సుగుణము పొడుపు
అక్షలాడులు సుపయోగించు
సాధారణము పాకెట్టు ధర ఉన్నము
సంజీ గూడు పండుపొడి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్ మంత్రేక్ — నరముల బలవృద్ధి టానిక్
ఉజాలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
మా స్టాకిస్టులుగా ఉండుట మీ కష్టమేనా ?

VISALAANDHRA Phone No. 75301 Regd. No. H/V. 47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 264 | విజయవాడ 19—1—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత. డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.చెట్టి రోడ్ మదరాసు-17

కరువు పరిస్థితుల పరిశీలనకు

రాయలసీమ జిల్లాలో శ్రీ రాజేశ్వరరావు పర్యటన

(విశాలాంధ్ర విలేకరి)

హిందూపూర్, జనవరి 18

రాయలసీమలో కరువుకు గురైన ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మండ్ర రాజేశ్వరరావు నేడు పర్యటన ప్రారంభించారు

కరువు ప్రాంతాలలో ఆయన రెండు రోజుల పాటు పర్యటన జరుపుతారు. పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ముగిసిన అనంతరం ఆయన గత రాత్రి బెంగుళూరు నుండి యిక్కడకు వచ్చారు.

శ్రీ రాజేశ్వరరావు నేడు అనంతపురం జిల్లాలోని మడకసిరా, కల్యాణదుర్గ్, ఉరవకొండ, గుత్తి తాలూకాలలో కొన్ని గ్రామాలలో పర్యటిస్తారు. రేపు కర్నూలు జిల్లాలో కరువు బాధిత ప్రాంతాలలో పర్యటిస్తారు.

అనేక నెలలుగా వర్షాభావం పరిణామంగా రాయలసీమలోని అనేక ప్రాంతాల్లో ప్రజలు కరువును 'గురై' నానా బాధలకు గురవుతున్న విషయం పాఠకులకు విదితమే.

శ్రీ రాజేశ్వరరావు వెంట ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వి. శె. ఆదినారాయణ రెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వెంగమ నాయుడు కూడ పర్యటనలో పాల్గొంటున్నారు.

అలీన దేశాల నిర్మాణాత్మక పాత్ర కర్ట్‌వాల్డీమ్ ప్రశంస

బెల్‌గ్రేడ్, జనవరి 18

ఐక్యరాజ్య సమితిలో అలీన దేశాలు నిర్వహించిన నిర్మాణాత్మక పాత్రను బి. రా. సె. ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ ప్రశంసించారు.

బెల్‌గ్రేడ్ దిన పత్రిక "పొలిటికా"కు యిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొలంబో శిఖరాగ్ర సమావేశం, ప్రపంచ సమస్యలపట్ల అలీన దేశాల వైఖరి ప్రపంచ సంక్షేమ దృష్టిలో చాలా ప్రాముఖ్యమైనదని ఆయన చెప్పారు

ఆర్థిక, సామాజిక రంగాలలో అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి అలీన దేశాలు చేస్తున్న ప్రయత్నాలను వాల్డీమ్ ప్రశంసించారు

రికార్డు స్థాయిలో విత్తనాల కార్పొరేషన్ వ్యాపారం

న్యూఢిల్లీ, జనవరి 18

కేంద్రవ్యవసాయ, ఆరిగేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ జాతీయ విత్తనాల కార్పొరేషన్ 1975 - 76 సంవత్సరంలో రికార్డు స్థాయిలో రు 22.82 కోట్ల వ్యాపారం చేసింది

ఈ విషయాన్ని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్ మైనీ నేడిక్కడ తెలియచేస్తూ కార్పొరేషన్ 1973 74 సంవత్సరంలో రు 8.31 కోటి 1974 75 లో రు. 15.43 కోట్ల వ్యాపారం మీ తమే చేసిందని అన్నారు.

కార్పొరేషన్ జనరల్‌బాడీ సమావేశం అనంతరం శ్రీ మైని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 20 అంశాల కార్యక్రమం క్రింద రైతులకు పన్నులపై చేసిన విత్తనాలను 10 నుండి 15 శాతం ధరలు తగ్గించి వరవరా చేయడంతోపాటు, బీహార్‌లో వరకు గురైన ప్రాంతాల్లో రైతులకు నిర్మిత మొత్తాల్లో విత్తనాలను ఉచితంగా వరవరా చేయడం జరిగిందని తెల్పారు.

ఈ వాస్తవ పరిస్థితి దృష్ట్యా మొత్తం వ్యాపారం ఎక్కువగా జరిగినప్పటికీ కార్పొరేషన్‌కు వచ్చినలాభం తక్కువగా వున్నదని వెలియచేశారు.

ఈ సంవత్సరం కార్పొరేషన్‌కు విశాఖపట్నం (వున్నులపోను) 25 లక్షల వచ్చిందని 20 శాతం బోనస్, 8 శాతం డెబెంచరు ప్రకటించడం జరిగిందని తెల్పారు.

వచ్చే 4, 5 సంవత్సరాలలో విత్తనాల గిరాకిని తట్టుకోనడానికై విత్తనాల శిక్షణను పెంచడానికి, నాణ్యతను పాటించే చర్యలతోపాటు, మార్కెటింగ్‌ను విస్తృతం చేయడానికి కార్పొరేషన్ తన్నుల తీసుకొంటున్నదని ఆయన తెల్పారు

కారగయాలో విత్తనాల ఎగుమతికి కార్పొరేషన్ కృషి కల్పుతున్నదని, ఇప్పటికే రు 70 లక్షల విలువచేసే విత్తనాలను ఎగుమతి చేయడం జరిగిందని ఆయన తెలియచేశారు

విత్తనాల నిలవలకు, ప్యాకింగ్‌కు హైదరాబాద్, ఢిల్లీలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెల్పారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆహ్వానంపై పర్యటిస్తున్న జి. డి. ఆర్. సోషలిస్టు యూనిటీపార్టీ ప్రతినిధివర్గ నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు, జెరా ప్రాంతీయ కమిటీ ప్రథమ కార్యదర్శి హెర్బర్ట్ జిగెనాన్, మరో సభ్యుడు డాక్టర్ సిగ్‌ఫ్రీ బట్‌సర్, దుబాసీ శ్రీమతి రూత్ జెరికా.

యస్.ఇ.డి. ప్రతినిధివర్గానికి ఏలూరులో ఘన స్వాగతం

ఏలూరు, జనవరి 18

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఆహ్వానంపై ప్రస్తుతం దేశంలో పర్యటిస్తున్న జి డి ఆర్ సోషలిస్టు యూనిటీపార్టీ (ఎస్ ఇ. డి) ప్రతినిధివర్గానికి నేడిక్కడ ఘన స్వాగతం లభించింది

ఎస్. ఇ డి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు హెర్బర్ట్ జిగెనాన్ నాయకత్వాన ఐదుగురు సభ్యులతో కూడిన ఈ ప్రతినిధి వర్గంతో పాటు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ కె. ప్రతాపరెడ్డి విజయవాడ నుండి ఇక్కడకు వచ్చారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయం వద్ద ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు, శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ జిల్లా కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీయుతులు మారెళ్ళ నరసింహారావు, ఎ సర్వేశ్వరరావు, భూపతిరాజు సుబ్బరాజు, వి. మల్యాం స్వాగతం చెప్పారు

తర్వాత ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలపై స్నేహపూర్వక వాతావరణంలో అభిప్రాయాలను మార్పిడి చేసుకొనడం జరిగింది

అనంతరం స్థానిక వై. యం. హెచ్. ఎ హాల్లో జరిగిన పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశంలో ఎస్, ఇ. డి ప్రతినిధులు పాల్గొన్నారు

ఈ సమావేశానికి శ్రీ వంకా సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు స్వాగతం చెప్పారు

ప్రతినిధివర్గ నాయకుడు హెర్బర్ట్ జిగెనాన్ కృతజ్ఞతలు తెలియచేశారు.

సోరెన్‌సేన్ ఉపసంహరణ

సి. ఐ. ఏ అధిపతి నామినేషన్ నుండి

వాషింగ్టన్, జనవరి 18

అమెరికా సెనెట్‌లో తీవ్ర అభ్యంతరాలవల్ల సి ఐ ఎ. అధినేతగా నామినేషన్‌ను ఉపసంహరించవలసిందిగా కార్టర్‌ను కోరానని తెలిపారు కార్టర్ నుండి వచ్చిన సమాధానమేమిటో ఆయన తెలియజేయలేదు, జార్జియాలో వుంటున్న కార్టర్ మొన్ననే సోరెన్‌సేన్ నియామకాన్ని మరోసారి ధృవీకరించాడు.

సోరెన్‌సేన్ విజ్ఞప్తిని కమిటీ ఆమోదిస్తుందని సెనెట్ కమిటీ అధ్యక్షులు డేనియల్ డెమొక్రాట్ ప్రకటించారు

క్యూబా నాయకులు ఫైడల్ కాస్ట్రో అనేక మంది విదేశీ నాయకులను హత్య చేసేందుకు గతంలో జరిగిన కుట్రలలో సోరెన్‌సేన్‌కు భాగస్వామ్యం వున్నదని ప్రధాన ఆరోపణ ఒకటి వున్నది అయితే ఈ ఆరోపణ నిజంకాదని, సి. ఐ ఎ, కుట్ర పథకాలను తానే మొదట బహిర్గతం చేశానని సోరెన్‌సేన్ ప్రకటించారు.

అమెరికా నావికులు 17 మంది గల్లంతు

బార్సెలోనా, జనవరి 18

అమెరికా ఆరవ నౌక దళానికి చెందిన 17 మంది నావికులు ఇక్కడ రేవులో రెండు నౌకలు ఢీ కొని సంభవించిన ప్రమాదంవల్ల సముద్రంలో మునిగిపోయారు.

మరో 19 మంది నావికులు గాయపడ్డారు

విశాఖ అల్యూమినం ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వ ఆమోదం

గనుల మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 18

ప్రభుత్వరంగంలో 300 కోట్ల రూపాయల అప్పుతో నిర్మించి తలపెట్టిన అల్యూమినా ఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పడానికి కేంద్ర ఉక్కు, గనుల శాఖ అనుమతించినట్లు రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

సచివాలయంలో మంత్రి శ్రీపురుషోత్తమరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో వివరాలను చర్చించడానికి తాను రేపు ఢిల్లీ బయలుదేరుతున్నట్లు తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన తెరుకు అల్యూమినా ఫ్యాక్టరీలలో మరో దానిని ఒరిస్సాలో నెలకొల్పుతున్నాడు.

కేంద్ర మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్‌తో ఫ్యాక్టరీ నిర్మాణ విషయాలపై సమగ్రమైన చర్చ జరిపిన అనంతరం త్వరలో నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

బేరైటు ఎగుమతి

కడపజిల్లా మంగంపేట గనులలో అభివృద్ధిలో వున్న బేరైటు ఖనిజాన్ని 8 వేల టన్నులు కచ్చా ఫీడ్‌బేస్ నుండి అబుదాబీకి ఎగుమతి చేస్తున్నట్లు అధికారి, గనుల శాఖమంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి తెలియచేసారు.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ అబుదాబిలోని నెరి ఎయిర్స్ ఇంటర్నేషనల్ సంస్థకు మధ్య బేరైటు ఖనిజం ఎగుమతికి సంబంధించి ఒప్పందం కుదిరింది ప్రతి సంవత్సరం రాష్ట్ర మైనింగు కార్పొరేషన్, లక్ష టన్నులకు ఒప్పందం ప్రకారం అబుదాబికి ఎగుమతి చేయాల్సివుంది

టన్ను ఒకటికి 52 డాలర్లు చెల్లిస్తున్నట్లు మంత్రి తెలియచేశారు.

బేరైటు ఖనిజం నూనె తత్సమానంగా ఉపయోగిస్తారు. వస్త్రుతం మంగంపేట గనుల్లో సంవత్సరానికి రెండు లక్షలఖనిజం ఉత్పత్తి చేయబడుతున్నది. ఈ గనుల్లో 8 కోట్ల టన్నుల ఖనిజం వున్నట్లు ఇప్పటివరకు జరిగిన పరిశోధనవల్ల తేలిందని శ్రీ పురుషోత్తమరెడ్డి వెల్లడించారు.

ఖమ్మం. కర్నూలు జిల్లాలలో కూడా బేరైటు ఖనిజం లభిస్తుందని సర్వేలో తేలిందని మంత్రి వెల్లడించారు.

పట్టణాస్తుల పరిమితి చట్టం అమలు భవన నిర్మాణాలకు ఆటంకం కారాదు

ముఖ్యమంత్రులకు కేంద్రమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 18

పట్టణాస్తుల గరిష్ఠ పరిమితి చట్టంఅమలు పరితంగా దేశంలో భవన నిర్మాణ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూసేందుకు తగ్గట్టు తీసుకోవాల్సిందిగా కోరుతూ కేంద్ర వర్క్సు హౌసింగ్‌శాఖ మంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాశారు.

కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కూడా యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక మార్గదర్శక సూత్రాలను పేర్కొంది. పారిశ్రామిక విస్తరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిందాలని, పట్టణాస్తుల గరిష్ఠపరిమితి చెలువలవున్న భూములలో భవన నిర్మాణానికి ప్లానులకు త్వరితంగా అమోదం తెలపాలని ఈ మార్గదర్శక సూత్రాలలో పేర్కొనడం జరిగింది.

శ్రీ హితేంద్రదేశాయ్ అధ్యక్షతన జరిగిన వర్క్సుహౌసింగ్ మంత్రిత్వశాఖకు అనుబంధంగాఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీ సమావేశం వివరాలను పత్రికల వారికి వివరిస్తూ వర్క్సు హౌసింగ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జె. కామత్ పై విషయాలు తెలిపారు.

ఇంతవరకూ 74 లక్షల యిళ్ళ స్థలాలకు భూమిలేని వారికి కేటాయించడం జరిగిందని ఇందులో 56 లక్షల ఇళ్ళ స్థలాలు ఇప్పటికే వారికి అప్పగించడం జరిగిందని శ్రీ హితేంద్ర దేశాయ్ సమావేశంలో చెప్పారు

ఇళ్ళస్థల పట్టాల వితరణాన్ని రాష్ట్రాలు లేక కేంద్రం అమలు చేయాలన్న తమ మంత్రిత్వశాఖ సిఫార్సులను ప్రణాళిక సంఘం పరిశీలిస్తోందని శ్రీ దేశాయ్ చెప్పారు.

భూమిలేని కార్మికులకు ఇళ్ళ స్థలాలు కేటాయించే పథకం అమలు పురోగతిని సమీక్షించేందుకు ప్రతి రాష్ట్రంలో ఒక యంత్రాంగాన్ని నెలకొల్పాలని యిటీవల కలకత్తాలో జరిగిన అఖిలభారత గృహనిర్మాణ శాఖ మంత్రుల మహాసభ సిఫార్సు చేసినట్లు కేంద్ర వర్క్సు హౌసింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ చెప్పారు.

ఇళ్ళస్థలాలు కేటాయించిన వారికి ఆ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకొనడానికి సహాయం చేసేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యిప్పటికే చర్యలు తీసుకున్నాయని శ్రీ భగత్ చెప్పారు.

20 అంశాల కార్యక్రమం అమలుకు యావచ్ఛక్తి వినియోగం:

ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని సూచన

న్యూఢిల్లీ, జనవరి 18

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు ఉపకు యావచ్ఛక్తి వినియోగించాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు విజ్ఞప్తి చేశారు

గ్రామీణ వరవతి ఏర్పాట్లను విస్తృతపరిచి పటిష్టవంతం చేసేందుకు ఒక భారత వ్యవసాయాభివృద్ధి బ్యాంకును నెలకొల్పనున్నట్లు శ్రీ మతి గాంధి ప్రకటించారు.

20 అంశాలు, 5 అంశాల కార్యక్రమాల అమలును సమీక్షించేందు కుద్దేశించిన ముఖ్యమంత్రుల ఒకరోజు మహాసభను ప్రధాని శ్రీమతి గాంధి నేడు ప్రారంభించారు.

పెద్ద మొత్తంలోవున్న ఆహార ధాన్యాల నిల్వలను, ఎదేశీహారక నిల్వలను వినియోగించడం ద్వారా కొరత అనే భయాందోళనలను తొలగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. దిగుమతి విధానాన్ని సవరించడం జరుగుతోంది.

పారిశ్రామిక వుత్పత్తి, ఉత్పాదక శక్తి వినియోగంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోంది ఈలక్ష్య సాధనలో కార్మికులు పెద్ద ఎత్తున సహకారం అందించాలి.

ఖాద్యతైలాల అంతర్ రాష్ట్రరవాణాపై కొన్ని రాష్ట్రాలు ఆంక్షలు విధించాయి. జాతీయ మార్కెట్‌ను దెబ్బతీసే ఈ ఆంక్షలను విధించరాదు. ధరల పెరుగుదలను నిరోధించే జాతీయ విధానాలకు ఈ ఆంక్షలు అవరోధం కల్పిస్తున్నాయి.

ప్రజల సామాజిక ఆర్థిక జీవనంలో కీలక అంశాలకు వర్తించే 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని ఉద్వృతంగా అమలు పర్చాలి, భూసంస్కరణలు సత్వరంగా అమలు జరిపేందుకు, మంచినీటి సౌకర్యాలు కల్పించేందుకు, దీర్ఘకాలిక జాతీయ అభ్యున్నతిని దృష్టిలో వుంచుకొని అడవుల సంరక్షణకు ముఖ్య మంత్రులు ప్రత్యేక శ్రద్ధను కేంద్రీకరించాలి.

విధానాల అమలును పూర్తిగా నిరంకుశాధికారులకు వదిలి వేయకుండా ఉపయుక్తమైన

[మిగతా 3 వ పేజీలో]

వారణాసి సమీపంలో రెండు రైళ్ళు ఢీకొని 22 మంది మృతి

వారణాసి, జనవరి 18

ఇక్కడకు 15 కిలోమీటర్ల దూరంలోగల మొగల్ సరాయ్ స్టేషన్‌వద్ద నేటి ఉదయం రెండు ప్రయాణీకుల రైళ్ళు 'ఢీ'కొని 22 మంది చనిపోగా, మరో 70 మంది గాయపడ్డారు

అసన్‌సోల్ ప్యాసెంజర్ రైలు మొగల్ సరాయ్ అవుటర్ సిగ్నల్‌వద్ద నిలుచనివున్న వారణాసి - మొగల్‌సరాయ్ - అలహాబాద్ రైళ్లను 'ఢీ' కొన్నది.

ఈ ప్రమాదంలో మూడు రైలు పెట్టెలు పూర్తిగా ధ్వంసమయ్యాయి గాయపడిన వారిని మొగల్ సరాయ్ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాద వార్త తెలిసిన వెంటనే వారణాసి డివిజన్ కమిషనర్ శ్రీ జి.సి. మిత్తల్ ప్రమాదస్థలికి చేరుకున్నారు.

పునరావాసానికి మరో కోటి 25 లక్షల రూపాయలు మంజూరుచేసినట్లు మంత్రి తెలిపారు.

ఆస్ట్రేలియా రైలు ప్రమాదంలో 70 మంది మృతి

సిడ్నీ జనవరి 18

ఆస్ట్రేలియా రాజధాని సిడ్నీవద్ద యీరోజు ఉదయం పెద్దరైళ్ళు ప్రమాదం సంభవించి 70 మంది చనిపోయారు.

ఈ వర్షమాదంలో అనేకమంది గాయపడ్డారు పట్టాలు తప్పిన రైలుబోగీమీదకు వచ్చి నిలిచిపోవటంతో రవాణా పూర్తిగా స్తంభించిపోయింది.

అతివేగంగా వస్తున్న రైలు ఇంజన్ పట్టాలు తప్పి ఎదురుగా వున్న బ్రిడ్జిని ఢీకొన్నది రైలు ఇంజన్ ప్రక్కనేవున్న మొదటి,మూడవ పెట్టెలు ధ్వంసమయ్యాయి రెండవ పెట్టెకు ఎటువంటి నష్టం సంభవించలేదు.

చచ్చి బతికిన "రాము"ని కథ

హైదరాబాద్, జనవరి 18

హిందీచిత్రం "హాథీమేరా సాథీ"లో నటించిన "రాము" అనే ఏనుగు చనిపోయిందని కొల్హాపూర్ నుండి సమాచార్ పంపిన వార్తను గ్రేట్ ఓరియంటల్ సర్కస్ జనరల్ మేనేజర్ శ్రీ యం. సందన్ తిరస్కరించారు.

ఈ చిత్రంలో నటించేందుకు తానే రామును యిచ్చానని ఆ ఏనుగు యిప్పుడు తన వద్దనే వున్నదని శ్రీ సందన్ చెప్పాడు ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రతిరోజు సర్కస్‌కు వచ్చే వందలాది మందికి "రాము" వినోదాన్ని అందిస్తున్నదని శ్రీ సందన్ పేర్కొన్నారు.

ఇటీవల శ్రీ సంజయ్‌గాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు తన "రాము"చే అయనకు తొండంతో పూలమాలలు వేసిందని చెప్పాడు

రిజర్వ్ బ్యాంక్‌చే రు.1 కోటి రుణం

ప్రాథమిక చేనేత సంఘాల వస్త్రాల కొనుగోలుపై

హైదరాబాద్ జనవరి 18

తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాల నుండి వస్త్రాలను సేకరించడానికి రిజర్వుబ్యాంకు అడగంగా ఒక కోటి రూపాయల రుణాన్ని మంజూరు చేసినట్లు సహకార బ్యాంకు అధికారులకు నేడు వర్తమానం అందింది.

చేనేత శాఖ మంత్రి శ్రీ కె వి కేశవులు యీ విషయాన్ని సచివాలయంలో పత్రికా విలేకరులకు తెలియచేశారు

తుపాను సంభవించిన ప్రాంతాలలో దెబ్బతిన్న ప్రాథమిక సహకార సంఘాల పాడు.

ఆసక్తికరంగా ముగియనున్న మద్రాసు క్రికెట్ టెస్ట్

185/9 పరుగులకు ఎం. సి. సి. డిక్లేర్

మద్రాసు, జనవరి 18

భారత - యం. సి సి జట్ల మధ్య యిక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలలో యం. సి. సి. జట్టు నేడు నాల్గవరోజు టీ విరామ సమయానికి 35 నిమిషాలు ముందు 9 వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసి తమ రెండవ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది

ఈ టెస్టులో విజయం సాధించాలంటే భారతజట్టు 284 పరుగులు చేయవలసివుంది

చంద్రశేఖర్ 50 పరుగులకు 5 వికెట్లు, ప్రసన్న 55 పరుగులకు 4 వికెట్లు తీసుకున్నాడు.

మొన్న ఆదివారం ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 44 పరుగులు చేసిన యం. సి సి జట్టు నేడు బాట్స్‌మెన్ బోర్డర్లు చంద్రశేఖర్. ప్రసన్నల దాటికి తట్టుకొని నిలబడలేక పోయింది.

చంద్రశేఖర్ తన రెండవ ఓవర్‌లోనే మొన్న నైట్ వాచ్ బ్యాట్స్‌మన్‌గా వచ్చిన లివర్‌ను స్కోరు 54 పరుగులుండగా అవుట్ చేశాడు తర్వాత అమిన్, బ్రియర్లీలు కలసి స్కోరు 84 పరుగులకు పెంచారు అదే స్కోరువద్ద చంద్రశేఖర్ వెంట వెంటనే అమిన్, రాండాల్‌ల వికెట్లు పడగొట్టి భారత్ జట్టు విజయానికి అవకాశం కల్పించాడు. అమిన్ 163 నిముషాలు ఆడి 48 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు బౌండరీలున్నాయి.

చంద్రశేఖర్ 5/50



ప్రసన్న 4/55

చంద్రశేఖర్ బౌలింగ్‌లో అపర్‌నాథ్ కాచ్ చేయగా లివర్ అమిన్‌లు, కిర్మాని క్యాచ్ చేయగా రాండాల్ అవుటయ్యాడు బంద్ర బౌలింగ్‌లోనే స్కోరు 124 వద్ద బ్రియర్లీ క్యాచ్ బౌల్డు అయ్యాడు.

బ్రియర్లీ అవుటయిన అనంతరం వచ్చిన అమర్‌నాథ్ దూకుడుగా ఆడి త్వరితంగా 11 పరుగులు చేసేప్పటికి స్కోరు 135 పరుగులుకాగానే ప్రసన్న బౌలింగ్‌లో ఎడిల్ క్యాచ్ చేయగా అవుటయ్యాడు లంచ్‌తర్వాత స్కోరు 141 వద్ద ఏనన్న బౌలింగ్‌లో చంద్రశేఖర్ క్యాచ్ చేయగా 4 పరుగులకు క్రిసిటర్ 159 పరుగుల వద్ద ప్రసన్న బౌలింగ్‌లో గ్రేగ్ ఎల్. బి. డబ్ల్యు అవుటయ్యాడు. అండర్‌వుడ్ కూడా చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

యం. సి సి. 9 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసి డిక్లేర్ చేసే సమయానికి బార్వర్డ్ 10 పరుగులతో, విల్లీస్ 4 పరుగులతో ఆటలో వున్నారు.

నికరలాభం ప్రాతిపదికపై రు.100 కనీస బోనస్

ప్రస్తుత చట్టాన్ని సడలిస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 17

కనీస బోనస్ చెల్లింపుకు సంబంధించి బోనస్ చట్టంలోని నిబంధనను కేంద్రప్రభుత్వం నేడు సడలించింది

లాభనష్టాల బాతాలో నికరలాభం వుండి పీటీఆర్ పథకం తగిన మిగులు తేలనివండి కంపెనీలు 1976 సంవత్సరానికి ప్రతి ఉద్యోగికి రు 100 చెల్లించాలి

ఈ సడలింపువల్ల కొన్ని లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని నేడు యిక్కడ ఈ ప్రకటన చేసిన కేంద్ర మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి అన్నారు.

మధ్యతరగతి కార్మికులకు అవసరమైన కనీస బోనస్ విలువను పెంచడం విషయంలో యజమానులు సమర్పించిన లెక్కలు కల్పితంగా జరిగింపడమే కాకుండా కాని పొదుపుచర్యలనుకూడా అవలంబిస్తున్నారని ఆయన అన్నారు

ఉత్పత్తి, ఉత్పాదకశక్తి ప్రాతిపదికపై బోనస్ చెల్లించే ఒప్పందాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలనేది ప్రభుత్వ అభిప్రాయమని, ఆటువంటి ఒప్పందాలు నాలుగు సంవత్సరాల కాలానికి జరగాలని ఆయన అన్నారు.

నేటి నిర్ణయాలు అమలుకు అనుగుణంగా అవసరమైన శాసనపర సవరణలు వస్తాయని ఆయన అన్నారు.

కార్మికమంత్రి తన క్రింది ప్రకటన చేశారు,

1965 సంవత్సరపు సవరించిన బోనస్ చట్టం పనితీరులో గత సంవత్సరపు అనుభవం దృష్ట్యా కార్మిక సంఘాలు తన క్రింది మూడు ప్రధాన అంశాలను లేవనెత్తుతున్నాయి.

(ఎ) ఉత్పత్తి,ఉత్పాదకశక్తి బోనస్‌సు అనుసంధించి చెల్లించేందుకు చట్టంలోని 31 ఎ సెక్షన్ క్రింద ఒప్పందం కుదుర్చుకోనేందుకు యజమానులు నిరాకరణ.

(బి) అడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్స్ కంపెనీల లాభ నష్టాల బాతాలు అచ్చితంగా వుండటం.

[సి] సంవత్సరంలో లాభాలు వచ్చినా బోనస్ చెల్లించక పోవడం

ఇప్పటికి కొంతకాలంగా ఇవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని ఆయన అన్నారు

15 సంవత్సరాలలోపు వయసుగల ఉద్యోగులకు బోనసు మొత్తం రు. 60 పుండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విధంగా చెల్లించే బోనస్ నికరాదాయాన్ని మించినచో ఏర్పడిన లోటును ఆ తదుపరి సంవత్సరంలో భర్తీచేసి లెక్కకట్టుకోవచ్చునని నిర్ణయించబడింది.

ఒక సంవత్సరంలో నికరాదాయం లేనటువంటి సంస్థలకూ, కేటాయింపుకు తగిన మిగులువుండి ఆ ప్రాతిపదికపై బోనస్ చెల్లించిన సంస్థలకూ, ఉత్పత్తి, ఉత్పాదకశక్తి ప్రాతిపదికపై చట్టంలోని 31-ఎ నిబంధన క్రింద బోనస్ ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకూ, కొత్తగా ఏర్పడి చట్టంలోని 16వ సెక్షన్ క్రిందికిబచ్చే సంస్థలకు, ప్రస్తుతం చేసిన నిర్ణయం వర్తించదు.

హరిజన సహకార వ్యవసాయ క్షేత్రం

బొబ్బిలి, జనవరి 18

ప్రభుత్వం కేటాయించిన 66 ఎకరాల చెడువు క్రింద భూమిని 33 హరిజనకుటుంబాలు సంయుక్తంగా సాగుచేసి 1975-76 లో మొత్తం రు 15,675 నికర ఆదాయాన్ని సంపాదించాడు ఈ మొత్తాన్ని వారు సమానంగా పంచుకొంటారు.

శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకా వెంగళరాయపురంలో మండలివారి చెడువు క్రింద ఈ భూమిని భూస్వాముల నుండి ఎంత బలమైన వత్తిడులువచ్చినా ప్రభుత్వం హరిజనులకు కేటాయించింది.

ప్రభుత్వ సహాయంతో ఈ భూమిలో రెండు బోర్‌వెల్‌లు, రెండు మామూలు బావులు తవ్వబడ్డాయి. రు. 4 వేల తక్కావిడ రుణంతో అరు జతల ఎద్దులు, ఒక ఆయిల్ ఇంజన్ కొనుగోలు చేశాడు. విత్తనాలకు రు. 5,775, టార్టర్ వినియోగానికి రు. 6,000 కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ భూమిని సంయుక్తంగా సాగుచేసుకుని దానికి "ఇందిరా సహకార క్షేత్రం" అని పేరుపెట్టుకున్నట్లు వారి నాయకుడు శ్రీ ఎస్లాల అప్పయ్య చెప్పాడు.

విశాలాంధ్ర

1977 జనవరి 19 బుధవారం

అత్యవసర పరిస్థితి సడలింపు క్రమాన్ని మరింత త్వరితం చేయాలని విజ్ఞప్తి

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ తీర్మానం పూర్తి పాఠం

బెంగుళూరు, జనవరి 18

అత్యవసర పరిస్థితి సడలింపును మరింత త్వరితంచేసి, సాధ్యమైనంత త్వరలో అత్యవసర పరిస్థితిని పూర్తిగా ఎత్తివేయగలదనే ఆశాభావాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం వ్యక్తం చేసింది.

ఇందుకు సంబంధించి ప్రధాన మంత్రి ఇటీవలి కాలంలో చేసిన ప్రకటనలవల్ల కార్యవర్గం ఒక తీర్మానంలో హర్షం ప్రకటించింది.

(జనవరి 12-16 తేదీలలో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశం ఆమోదించిన తీర్మానంలోని కొన్ని భాగాలను యిదివరకే ప్రచురించాము. దీనిపై కార్యవర్గం ఆమోదించిన తీర్మాన పూర్తి పాఠాన్ని దిగువ నిస్తున్నాం — ఎం.)

"భారతదేశ ప్రజాస్వామ్యానికి, జాతీయ ఐక్యతకు, స్వాతంత్ర్యానికి అస్థిరీకరణ వల్ల ఏర్పడిన తీవ్ర ముప్పును నివారించేందుకు గాను 19నెలల క్రితం అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారి తీసిన తీవ్రమైన పరిస్థితులలో మెరుగుదలను భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం సంతృప్తితో పరిగణనలోకి తీసుకున్నది. ఈ హర్షణీయమైన మార్పు మితవాద, ఫాసిస్టు శక్తులపై ప్రభుత్వం జరిపిన ఎదురు దాడితో పాటు ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని రక్షించేందుకు దేశభక్తి యుత, ప్రజాతంత్ర శక్తుల అప్రమత్తత, పోరాటంవల్లకూడా సాధ్యమైంది మన జాతి, దాని భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా పోరాటం అనివార్యమనే దోరణిలో అత్యవసర పరిస్థితి వంటి అసాధారణ చర్యను మన ప్రజలు అంగీకరించారు.

అత్యవసర పరిస్థితిని ప్రకటించే సమయంలో నిర్ణీతకాలంపాటు అత్యవసర పరిస్థితి కొనసాగదని రాష్ట్రపతి, ప్రధానమంత్రి కూడా దేశానికి హామీనిచ్చారు అత్యవసర పరిస్థితియొక్క రాజకీయ ప్రాముఖ్యతను నత్యేకించి దేశ ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యాన్ని రక్షించుకునేందుకు అస్థిరీకరణ శక్తులపై ఎదురుదెబ్బ తీసేందుకు ఈచర్య ప్రధానంగా కేంద్రీకరించ బడిందనే కోణాన్ని ముందుకుతెచ్చేందుకు ఈప్రకటనలు దోహదం చేశాయి. ఇది ప్రజలను చైతన్యవంతులను చేసింది. అత్యవసర పరిస్థితి పెనుక ప్రజలు సమీకృత మయ్యేందుకు సహకరించింది రాజ్యాంగం హామీ యిచ్చిన సామాన్య పౌరుల కొన్ని ప్రాథమిక హక్కులు, ఆపోపాటు తమ ప్రజాతంత్ర హక్కులు, స్వేచ్ఛలపై విధించిన కొన్ని ఆంక్షలను తాత్కాలికంగా ప్రజలు అంగీకరించారు అస్థిరీకరణ శక్తులను నిరాయుధులను చేసిన తర్వాత, ప్రజా స్వామ్యంపై దాడి తొలగిపోయిన తర్వాత ఈ ఆంక్షలు రద్దుచేయబడతాయని, మన పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థ, మన రాజకీయజీవనం మామూలుగా పనిచేయటాన్ని పునరుద్ధరిస్తారని ప్రజలు ఆశిస్తారు.

ఈ దిశలో రాజకీయ పరిస్థితి మెరుగయిందని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం అభిప్రాయపడుతున్నది. అత్యవసర పరిస్థితి సడలింపు, మామూలు పరిస్థితుల పునరుద్ధరణ దిశగా కృషి చేయవలసిన ప్రాముఖ్యతను గొహతి ఎ.ఐ.సి.సి సమావేశ రాజకీయ తీర్మానం సరిగా గుర్తించింది. పరిస్థితిమెరుగవడిందనే విషయాన్ని ఒక విషయం ఎత్తేకించి తెలియచేస్తుంది అదేవిధంగా జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన గల సంఘర్షణ సమితి ఆందోళనలో పాల్గొన్న నాయకులు, నిర్వాహకులలో ఎక్కువమందిని విడుదల చేయటం జరిగింది. ఈ నాయకుల ఆశ, ప్రధానమంత్రికి మధ్య చర్చలు జరగాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో వున్నది

దేశ రాజకీయ పరిస్థితులలో మామూలు పరిస్థితులను పునరుద్ధరించాలనే ప్రజల ఆకాంక్షకు ప్రభుత్వం సానుకూల పైఖరి ప్రదర్శించడంవల్ల భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం హర్షం ప్రకటిస్తున్నది అత్యవసర పరిస్థితిని సడలించే కార్యక్రమం త్వరితం చేయబడుతుందని ఆశిస్తున్నది

అత్యవసర పరిస్థితి నిరవధికంగా కొనసాగడం అనివార్యంగా ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణులను పటిషం చేస్తుందని, నిరంకుశ అధికారుల పెత్తందారీ వైఖరికి, జులుంకు ప్రోత్సాహాన్ని కల్పిస్తుంది అనిటికన్నా ముఖ్యంగా మన దేశంలో పున్నటువంటి ప్రజాతంత్ర వ్యవస్థను దిక్కుతోచకుండా చేస్తుంది

మామూలుపరిస్థితులను ఏర్పాటుచేసేందుకు సాధ్యమైనంత త్వరలో అత్యవసర పరిస్థితిని రద్దుచేసేందుకుగాను ప్రభుత్వం, పార్లమెంటులోగల పార్టీల ప్రతినిధుల మధ్య తర్పులకు అవును ఏర్పడిందనే అభిప్రాయంతో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం వున్నది.

అత్యవసర పరిస్థితి సడలింపులట్ల ప్రధాన మంత్రిచేసిన ప్రకటనలను కేంద్ర కార్యవర్గం హర్షిస్తుంది. సాధ్యమైనంత త్వరలో అత్యవసర పరిస్థితిని ప్రభుత్వం ఎత్తివేయగలదని ప్రధానమంత్రి ప్రకటించటం ఆశాభావంతో వుంది ఈవిధంగా చేయటం ప్రజలందరి ఆకాంక్షకు అనుగుణంగా వుంటుందని కేంద్ర కార్యవర్గం విశ్వసిస్తున్నది.

ఐదు జోన్‌లుగా రాష్ట్రంలోని ఆర్. టి. సి. డివిజన్‌ల విభజన

అధికారుల సమావేశంలో నిర్ణయించినట్లు చైర్మన్ శ్రీ నరసింగరావు వెల్లడి

విజయవాడ జనవరి 18

వరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఆర్. టి సి డివిజన్‌లను ఐదు జోన్‌లుగా విభజించినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ పి. నరసింగరావు పత్రికల వాళ్ళకి తెలిపారు

ఈనెల 15 న విజయవాడలో జరిగిన ఆర్. టి సి అధికారుల సమావేశంలో యీ నిర్ణయం తీసుకున్నట్లు విజయవిహార్ దగ్గర పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నరసింగరావు వివరించారు

ఈ ఐదు జోన్‌లుగా హైదరాబాద్, విజయవాడ, కడప, కరీంనగర్ విజయనగరం లను నిర్ణయించినట్లు, ఒక్కొక్క జోన్‌లో ఏరియా జనరల్ మేనేజరు, వర్క్సు మేనేజరు, డివ్యూటీ డైరెక్టర్ పర్సనల్, డిప్యూటీ ఎక్కౌంట్స్ ఆఫీసరు కంట్రోలర్ స్టోరు, పుంటారని ఆయన పేర్కొన్నారు

ఆ జోన్ ప్రాంతాలలో బస్సులు నడపటం, ఉద్యోగుల సంక్షేమం మొదలైన అంశాలు పూర్తిగా వారే చూడగలరని చెప్పారు

ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, కడపలో మాత్రమే వర్క్సుషాపులున్నాయి, కరీంనగర్, విజయనగరం వర్క్సుషాపుల పని ప్రారంభమైందని, అవికూడా సంవత్సరంలోపల పని చేయగలవని, ఒక్కొక్క వర్క్సుషాపుకు రు. కోటి, 25 లక్షలు ఖర్చు కాగలదని అందులో 12000 మంది చొప్పున కార్మికులు పనిచేయగలరని, ప్రతిజోన్‌లోను పెయింటుండి 200 మధ్య బస్సులు వుండగలవని కూడా శ్రీ నరసింగరావు వివరించారు

రెండేళ్ళలో సాగర్ కూడా జోన్

రెండేళ్ళలోపల నాగార్జునసాగర్‌నుకూడా జోన్‌గా నిర్ణయించగలమన్నారు. తెలంగాణా ప్రాంతంలోని కొన్ని జిల్లాలు, ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని జిల్లాలలోని బస్సు డిపోలు నాగార్జున సాగర్‌లో ఏర్పడనున్న వర్క్సుషాపు పరిధిలోనికి రాగలవని కూడా తెలిపారు తర్వాత తిరుపతి, నెల్లూరులలో కూడా జోన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

వచ్చే సంవత్సరానికి అన్ని రూట్లు జాతీయం

కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి కర్నూలు జిల్లాలలో 90 శాతం బస్సు రూట్లను జాతీయం చేశామని, అనంతపురం, కడప, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో అన్నిరూట్లను వచ్చే సంవత్సరం పూర్తిగా జాతీయం చేయగలమని చెప్పారు.

ఈ అధికారుల సమావేశానికి జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, జాయింట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం పి. వి అనంత, చీఫ్ ఇంజనీర్ బి వి. వేణుగోపాలరావు, ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. ఎస్. శివ రామయ్య, డివిజనల్ మేనేజర్లు తదితర అధికార్లు హాజరయ్యారు.

"సాగర్ అభివృద్ధి అథారిటీ" ఏర్పాటుకై కృషి

నాగార్జునసాగర్ ప్రాంతం విహార యాత్రాభివృద్ధికొరకై విజయపురి, పైలాన్ కాలనీవద్ద నాగార్జునసాగర్ డామ్ రిజర్వాయర్ సమీపాన ఆధునిక సౌకర్యాలు, అతి సుందరమైన ఉద్యానవనాలు, భవనాలతో బస్సు స్టేషన్‌ను నిర్మించాలని కార్పొరేషన్ నిర్ణయించినట్లు, ప్రాజెక్టు డిపార్టుమెంటు స్థలం యిచ్చుటకు నిరాకరించుటవలన, కార్పొరేషన్ బస్సు స్టేషన్ నిర్మించలేక పోయిందని, ప్రాజెక్టు డిపార్టుమెంటు చూపిన స్థలంలో అంతరబ్బు ఇచ్చు చేసి బస్సు స్టేషన్ నిర్మించుటకు ఇష్టపడుటలేదని ఆర్ టి సి చైర్మన్ శ్రీ పి. నరసింగరావు పత్రికావిలేకర్లతో చెప్పారు.

నాగార్జునసాగర్‌ను ఎంతో అభివృద్ధి చేయాలనుకొన్నామని, దానికి ప్రాజెక్టు డిపార్టుమెంటు సహకరించుటలేదని, ముఖ్యమంత్రితో సంప్రదించి "నాగార్జునసాగర్ డెవలప్‌మెంటు అథారిటీ"ని ఏర్పాటుచేయుటకు ప్రయత్నం చేయగలనని శ్రీ నరసింగరావు చెప్పారు.

నాగార్జునసాగర్‌లో అధునాతనమైన సౌకర్యాలతో హోటల్స్, బార్, కాటరింగ్ మరియు ప్రయాణ సౌకర్యాలను అభివృద్ధి

(మిగతా 3 వ పేజీలో)

ద్రవ్య చలామణి పరిస్థితిపై రిజర్వ్‌బ్యాంక్ ఆందోళన

రెండు సంవత్సరాలపాటు తగ్గుముఖం పట్టిన ద్రవ్యోల్బణ ధోరణులు యిటీవలి మాసాల్లో తిరిగి తలెత్తడం పట్ల తాజాగా రిజర్వ్‌బ్యాంక్ వెలిబుచ్చిన ఆందోళనతో మన ఆర్థిక పరిస్థితికి సంబంధించిన మౌలికాంశాలపై విస్తృత చర్చ నాగుతోంది. ద్రవ్య చలామణీ పెరుగుదల, ధరల పెరుగుదలపట్ల యిటీవలి మాసాల్లో ఆర్థిక, ప్రణాళికా మంత్రిత్వ శాఖల స్థాయిన జరిగిన ఉన్నతాధికార చర్చలేమి, తరచు వెలువడుతున్న ప్రకటనలేమి ఈ విషయమై ప్రభుత్వ వర్గాల ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. పరిస్థితి మేయిదాటి పోకుండా ద్రవ్యసరఫరాను అదుపులోపెట్టే చర్యగా బ్యాంకుల రుణాలు, పరపతి విషయమై ఆంక్షలు విధిస్తూ తాజాగా రిజర్వ్‌బ్యాంక్ ఆదేశాలు జారీచేసింది.

ఆర్థిక రంగంలో ప్రమాదకరంగా తయారవుతోన్న పరిస్థితికి దారితీసిన ఈపరిణామాలు ఏవో హఠాత్తుగా యిప్పుడిప్పుడే సంభవించినవెంతమాత్రం కావు. ద్రవ్యోల్బణ నిరోధ వ్యూహంలో భాగంగా గుత్తవర్గాల ప్రాబల్యాన్ని తగ్గించే ఖచ్చితమైన చర్యలను తీసుకోడానికి నిరాకరించిన ప్రదర్శించిన ఉదాసీన వైఖరి ఫలితమే యిది. పెట్టుబడుల నేకరణకు, ఎగుమతుల పెంపుకు ప్రోత్సాహకాలన్న పేరిట ప్రత్యక్ష పన్నులు, కంపెనీల డివిడెండ్ల పంపిణీకి సంబంధించి ప్రైవేటు రంగానికిచ్చిన రాయితీలవల్ల ఆశించిన ప్రయోజనాలు చెకూరలేదని, కొత్తగా రాయితీలిచ్చేది లేదని ఆర్థికమంత్రి యిటీవల చేసిన హెచ్చరికలే ప్రభుత్వ విధానాల అవ్యవస్థను తెలియచేస్తుంది

కాగా ద్రవ్యోల్బణ ధోరణులను అరికట్టే పేరిట ప్రభుత్వ వర్గాలు అనుసరించదలచిన వైఖరిలో గత రెండేళ్ల అనుభవం నుండి కొత్తగా నేర్చుకొన్నదీ పాతది మరచిపోయినదీ పున్నట్లు తోచడంలేదు. అధిక వేతనాలు, కరువుభత్యం, బోనస్‌ల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందని చెప్పి, కార్మికుల, ఉద్యోగుల ద్రవ్యాదాయాలను స్తంభింపచేసిన ఈ కాలంలోనే ధరలు పెరగడంకానీ, ద్రవ్య చలామణీ పెరుగుదల కాని ఎలా సంభవించిందన్న ప్రశ్నను కావాలని దాటవేయడం జరుగుతోంది. పైగా ఆహారధాన్యాల నిల్వలు, విదేశీ మారకపు నిల్వలు పెరిగినందువల్ల ద్రవ్యోల్బణ వత్తిళ్లు ఏర్పడ్డాయన్న వాదం ఒకటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో కొరతలు సమృద్ధి రెండూకూడా ఎలా సమస్యలు సృష్టించగలవన్న వాస్తవాన్ని ఈ పరిస్థితి నిరూపిస్తుంది

సరియైన పంపిణీ వ్యవస్థ లేనపుడు ఉత్పత్తి పెరగడం వల్ల అన్ని సమస్యలు పరిష్కారం కావన్న విషయాన్నే యిది మరోసారి స్పష్టం చేస్తుంది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను విస్తరించడం ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నిత్యావసర వస్తువుల్లో అతి ముఖ్యమైన ఆహార ధాన్యాలను సరఫరా చెయ్యొచ్చు; అలాగే నిల్వలవల్ల ఎదురవుతున్నట్లు చెప్పబడుతున్న సమస్యనుకూడా పరిష్కరించవచ్చుకదా. మరి ఆ దిశగా చర్యలు తీసుకోడానికి వున్న అభ్యంతరమేమిటో తెలియదు పైగా మరోవైపు నిల్వల పేరు చెప్పి ఆ వున్న ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను కూడా క్రమంగా రద్దుచేసే చర్యలు తీసుకోడం జరిగింది 'కేవలం ద్రవ్య సరఫరాకు సంబంధించిన సర్దుబాట్లు ఏర్పాట్లు వగైరా ఉపశమన చర్యలతోనే మన ఆర్థిక పరిస్థితి చక్కబడదని గత రెండేండ్ల అనుభవమే రుజువు చేసింది. నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి - పంపిణీక్రమంపై గుత్తవర్గాల పట్టును నిర్మూలించనిదే ఈ వైరుధ్యం పరిష్కారం కాదని ప్రభుత్వమూ, ఆర్థిక విధాన నిర్ణేతలు గుర్తించడం అవసరం. డి. ఎ. నిర్బంధ పొదుపు పథకం పొడిగింపు వగైరా చర్యలు అందుకు ప్రత్యామ్నాయం కాజాలవని, పైగా మరింత అననుకూల పరిస్థితికే దారి తీస్తుందని గమనించడం కూడా అంతే ముఖ్యం.

ఆహార ఉత్పత్తి పెంపుకై తీవ్ర కృషి : కాకినాడ సభలో గవర్నర్ ఉద్ఘాటన

కాకినాడ, జనవరి 18

జనదా పెరుగుదల దృష్ట్యా ఆహార ఉత్పత్తి పెంపుకై కృషిని తీవ్రతరం చేయాల్సిన అవసరత ఎంతైనా వుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్ డి భండారీ నొక్కి చెప్పారు. చేపల ఉత్పత్తి పెంపు ఈ సమస్యను పరిష్కరించిన గతదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

ఈనెల 16న యిక్కడ రెండవ బోటు నిర్మాణ యార్డును శంఖుస్థాపన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

హరిత శ్వేత విప్లవాలతోపాటుగా మరో విప్లవ (నీలి విప్లవం - సముద్ర ఉత్పత్తుల అభివృద్ధి) దిశగా రాష్ట్రం పయనిస్తున్నదని ఆయన అన్నారు.

డ్రాకిష్ వాటర్‌ఫిషింగ్, రెండవ బోటు నిర్మాణ యార్డు ఏర్పాటు మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో రాష్ట్రం సాధిస్తున్న సత్వర విజయాలకు సూచిక అని ఆయన పేర్కొన్నారు.

దేశంలో శేషంగా వున్న సహజ నీటి వనరులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు

మత్స్యపరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కేంద్ర ఫిషరీస్ విద్యాసంస్థ రూపొందించిన నూతన సాంకేతిక పద్ధతులను అనుసరించవలసిందిగా ఆయన సూచించారు.

పారిశ్రామిక ప్రదేశాల ప్రాంతవదికపై మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు

మత్స్యకారులకు జీవితభీమా పథకాన్ని వర్తింపజేయాలని ఆయన సూచించారు

క్రిష్ణపట్నం, నిజాంపట్నం రేవుల అభివృద్ధి అవశ్యకతను వివరిస్తూ, ఉన్నత స్థాయిల్లో ఈ సమస్యను చేపట్టడం జరుగుతుందని ఆయన హామీనిచ్చారు.

మత్స్యశాఖామంత్రి శ్రీ డి ముత్యాలస్వామి అధ్యక్షత వహిస్తూ, శిక్షణ పొందిన మత్స్యకారుల విద్యార్థులకు నాయం అందించడానికి కృషి చేస్తామని హామీ యిచ్చారు.

అంతకుముందు యం. యస్. సంజీవరావు స్వాగతం పలికారు రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. కృష్ణమూర్తి నివేదిక చదివారు.

అంతకుముందు, రు 6 లక్షల ఖర్చుతో నిర్మించే డ్రాకిష్ వాటర్‌ఫిష్ పార్కును గవర్నర్ శంకుస్థాపన చేశారు.

కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సి. వి కె. రావు వందన సమర్పణ చేశారు.

అనంతరం గవర్నర్ యార్డు కోస్తా బోటబిల్డర్స్ ఇంజనీర్ సంస్థను సందర్శించారు

పేద వర్గాల అభ్యున్నతికై కృషి గవర్నర్ భండారీ ఉద్బోధ

అమలాపురం, జనవరి 18

కరణాల్లో పరబడి నిర్లక్ష్యం చేయబడిన పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని గవర్నర్ శ్రీ ఆర్.డి. భండారీ నొక్కి చెప్పారు.

అమలాపురం తాలూకాపీసు ఆవరణలో నిన్న జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశం అత్యవసర పరిస్థితి అనంతరం అమలు పరుస్తున్న కాలపరిమితితో కూడిన 20 అంశాల కార్యక్రమం బలహీన వర్గాల సంక్షేమానికై ఉద్దేశింపబడిందని అన్నారు.

కోస్తాజిల్లాలలో వరుసగా మూడు గాలి తుపాను హెచ్చరికకు గురైన ప్రజలకు ఆయన సానుభూతి తెలియచేశారు.

తాను ఇప్పటికే తుపానుకు గురైన ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని, బాధ ఎత్తున సహాయం చేయాల్సిందిగా కేంద్రానికి వివరమైన నివేదికను పంపడం కూడా జరిగిందని ఆయన అన్నారు.

గోదావరి ఆనకట్టకు గండి పడటాన్ని ప్రస్తావించి, తానుదవళేశ్వరం వెళ్ళిచూడాలని, ఆనకట్ట పని త్వరితంగా పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రామపేంద్రరావు కనపడుతున్న దీక్షను, కష్టించి పనిచేయడాన్ని ఆయనకొనియాడారు.

కోనసీమ రైతులు ఇంకా ఎక్కువగా ధాన్యాన్ని, కొబ్బరికాయలు, ఇతర వాణిజ్య పంటలను ఉత్పత్తి చేయ దానికి కృషి సల్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కోనసీమలోని రోడ్లసంస్థితి అధ్వాన్నంగా వున్నదని ఆయన అన్నారు.

గవర్నరు ఇక్కడకు రాగానే అధికారులు, అనధికారులు మనంగా స్వాగతం చెప్పారు. సభకు సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించారు.

(శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వాన సమాజంలోని బలహీనవర్గాలు వాస్తవమైన ప్రయోజనాలు పొందగలుగుతున్నాయని అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ యు వి. రామపేంద్ర రావు మాట్లాడుతూ జిల్లాలో 20 అంశాల కార్యక్రమం క్రింద చేపట్టిన వివిధ పథకాలను వివరించారు.

స్థానిక కళాశాల ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ సి. వెంకటరావు గవర్నర్ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.

కాకినాడ సభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకర రావు స్వాగతం చెప్పారు.

గవర్నరు సతీమణి శ్రీమతి శకుంతలాబాయ్ భండారీ 1900 మందికి ఇళ్ళస్థలాలను పట్టాలు, మరో 100 ఎకరాల భూమి పంపిణీ చేయటం మంజూరు చేసిన రు 10 లక్షల 36 వేల రుణాలను పంపిణీ చేశారు.

మత్స్యకారులకు నైలాన్ వలలను కూడా శ్రీమతి భండారీ పంచి పెట్టారు.

ఒకరి మతాన్ని మార్చడం మరో వ్యక్తి ప్రాథమిక హక్కు కాదు సుప్రీం కోర్టు రూలింగ్

న్యూఢిల్లీ, జనవరి 17

ఒక వ్యక్తి మతాన్ని మార్చేందుకు మరో వ్యక్తికి రాజ్యాంగం క్రింద ప్రాథమిక హక్కు లేదని సుప్రీంకోర్టు విన్నవించింది

ఒక వ్యక్తి ఉద్దేశ్యపూర్వకంగా మరో వ్యక్తిని తన మతంలోకి మార్చడానికి ప్రయత్నించినట్లయితే రాజ్యాంగం 25 వ ఆర్టికల్ క్రింద దేశంలోని పౌరులందరికీ హామీ యివ్వబడిన ఆత్మా ప్రబోధం స్వేచ్ఛను అడ్డుకోవడమే అవుతుందని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.

పోలీసు, లేదా ఇతర రకాల వత్తిడి వల్ల ఒక మతం నుండి మరో మతానికి మారడాన్నినిషేధిస్తూఒకమతంనుండిమరోమతానికి బలవంతపు మార్పిడిల విషయంలో శిక్షలకు పిలుపునిస్తున్న 1968 మధ్యప్రదేశ్ ధర్మ స్వతంత్ర అభినయం 1967 ఒరిస్సా మత స్వతంత్ర చట్టాలు రాజ్యాంగ పరంగా చెల్లబడి అవుతాయని తీర్పు యిబుతూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రే అధ్యక్షతన ఆయిదుగురు న్యాయమూర్తులున్న సుప్రీం కోర్టు బెంచ్ పైరూలింగ్ ఇచ్చింది.

ఒరిస్సా మత స్వతంత్ర చట్టం రాజ్యాంగాలక్రింద చెల్లుబడికాదని, దాని అమలును నిలుపు చేయాల్సిందిగా ఒరిస్సా హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది

ఒరిస్సా హైకోర్టు తీర్పును సవాలుచేస్తూ ఒరిస్సా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసింది

సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్‌లో ప్రధాన న్యాయమూర్తి శ్రీ రేతోపాటు జస్టిస్ యం హెచ్. బేగ్, జస్టిస్ ఆర్ ఎస్ సర్కారియా, జస్టిస్ పి ఎన్. సింగర్, జస్టిస్ జస్వంత్ సింగ్‌లు వున్నారు.

బోగస్ చిట్‌ఫండ్ కంపెనీ ముఠా అరెస్టు : కరీంనగర్‌లో రు. 2 లక్షల మేరకు దగా

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 18

కరీంనగర్‌లో ఒక బోగస్ చిట్‌ఫండ్ సంస్థను నడుపుతూ 11 నెలల కాలంలో ప్రజలను రు. 2 లక్షలకు పైగా మోసం చేసిన ఎర్చుమ గోదావరిజిల్లా నర్సాపురానికి చెందిన యిందుగురు వ్యక్తుల ముఠాను రాష్ట్ర క్రైంబ్రాంచి కనుగొంది.

వీరిలో ఒకరు మినహా మిగిలిన వారు బంధువులే. బొమ్మిడి నారాయణరావు (56) ఆయన కుమారుడు బొమ్మిడి నూరిబాబులను జనవరి 12 న పోలీసులు హైదరాబాద్, భీమవరంలలో అరెస్టుచేసి జనవరి 15 న కరీంనగర్‌లో కోర్టు ముందు హాజరు పెట్టారు. వారిపై ఛార్జిషీట్ దాఖలు చేయవలసి వున్నందున జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపడం మిగిలిన ముగ్గురూ యింకా పరారీలో వున్నట్లు తెలుస్తుంది.

1974 ఆగస్టు 8 న శ్రీ రవి ఈజీ ఇన్‌స్టాల్‌మెంట్ కంపెనీ పేరుతో వీరు హైదరాబాద్‌లో ఒక సంస్థను రిజిస్టర్ చేశారు, వీరందరూ కరీంనగర్ వెళ్ళి రవి ఈజీ ఇన్‌స్టాల్ మెంట్స్ కంపెనీకి వివిధ చిట్ ఫండ్‌లలో సభ్యులుగా చేర్పించడం మొదలు పెట్టారు. ఈ బోగస్ కంపెనీలో సుమారు 600 మంది సభ్యులుగా చేరారు. రు. 2 లక్షలు వసూలు చేసిన తర్వాత వారు కరీంనగర్ వదలి వెళ్ళిపోయారు. 75 పెట్టెంబరు 9 న వారు తమ కంపెనీని మూసివేశారు

ప్రజల ఫిర్యాదులపై రాష్ట్ర క్రైంబ్రాంచ్ విచారణచేపట్టి 9 నెలల అనంతరం యిద్దరిని అరెస్టు చేసిందని పోలీస్‌వర్గాలు తెలిపాయి,

డిప్యూటి పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అదనపు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ యం. వి. నారాయణరావుల పర్యవేక్షణలో సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ యాదగిరితో కలసి ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమ్మద్ గౌస్ కేసు దర్యాప్తు చేశారు.

ఐక్య వియత్నాం విజయాలు

వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్ నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) రెండవ సమావేశం అత్యంత ఉత్సాహవాతావరణంలో జనవరి 11 న ప్రారంభం అయింది గత 1½ సంవత్సరంగా ఐక్య వియత్నాం సాధించిన విజయాలను యీ సమావేశం పరిశీలిస్తుంది 1976-80 పంచవర్ష ప్రణాళికలను రూపొందిస్తుంది

ఒకటిన్నర సంవత్సరం క్రితం నేషనల్ అసెంబ్లీ ఎన్నికల సమావేశంలో వియత్నాం పునరేకీకరణ ధృవీకరించబడింది ఉత్తర దక్షిణ వియత్నాంలలో సోషలిస్టు పరివర్తన సాధన విధానాన్ని ప్రకటించింది

వియత్నాం కార్మికులు, రైతాంగం తమ ప్రధానకర్తవ్యాలను పూర్తి చేస్తున్నారు వేలాదిగా వున్న ఫ్యాక్టరీలలో, మిల్లులలో గనులలో, సహకార వ్యవసాయ క్షేత్రాలలో ఉత్పత్తి ప్రోత్సాహకాలయి వర్ధిల్లుతున్నాయి యుద్ధ గాయాలను తుడిచివేసి సౌభాగ్యవంతమైన వియత్నాంను నిర్మించడానికి కృషి జరుగుతున్నది. వేల మంది వాలంటీర్లు దూర ప్రాంతాలకు వెళ్ళి వ్యవసాయాభివృద్ధికై కృషి చేస్తున్నారు

గత డిసెంబరు మధ్యలో జరిగిన వియత్నాం కమ్యూనిస్టుపార్టీ నాల్గవ మహాసభ వచ్చే 20 సంవత్సరాలలో వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్‌లో సోషలిజం పాదార్థిక, సాంకేతిక పునాదిని సృష్టించడం పూర్తి చేసే కర్తవ్యాన్ని వియత్నాం ప్రజల ముందు వుంచింది మహాసభ ఉత్తేజం అన్ని రంగాలలో ప్రతిబింబించుచున్నది

పరిశ్రమలు, వ్యవసాయ రంగంలోని అనేక శాఖలు బదవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరపు లక్ష్యాలనునిర్ణయించిన కాలానికి ముందే పూర్తి చేయాలి విద్యుత్ పరిశ్రమ అనుకొన్నదానికంటే 7 శాతం ఇంజనీరింగ్ పరిశ్రమ అదనంగా 10 శాతం పూర్తి చేశాయి

ఇరిగేషన్ పనులు గత సంవత్సరంకంటే 50 శాతం పెరిగాయి.

స్పెయిన్ జనవాక్య సేకరణ తతంగం: ప్రజాస్వామ్య ప్రతిపక్షాల పలుకుబడి

రాజకీయ వ్యవస్థక్రింద మగ్గుతున్న స్పెయిన్‌లో యిటీవల ముఖ్యమైన పరిణామం జరిగింది ఒకటి రాజకీయసంస్కరణబిల్లుపై జనవాక్య సేకరణ. రెండవది స్పెయిన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కారిల్లోను బెయిల్‌మీద విడుదల చేయడం.

రాజకీయ సంస్కరణ బిల్లును గత నెల 18 న ఓటరులో రూపొందించారు. ప్రాంకో నియంతృత్వానికి ప్రతిబింబంగా వుంటున్న కోర్టెస్ (పార్లమెంటు)లో దీని పై సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. ఈ బిల్లుప్రకారం రెండు సభలున్న పార్లమెంటు ఏర్పాటుచేయబడుతుంది అంతర్యుద్ధం తర్వాత ప్రథమంగా సార్వత్రికంగా, ప్రత్యక్షంగా రహస్యబాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగి పార్లమెంటు సభ్యులను ఎన్నుకుంటారు. ఈ జనవాక్య సేకరణలో రెండే రెండు ప్రశ్నాన్నాయాలున్నాయి. మొదటిది పశ్చిమ దేశాల తరహా ప్రజాస్వామ్యం ఏర్పాటు మార్గంలో వయసించాలా లేక ప్రాంకో నియంతృత్వపాలనా క్రమం కొనసాగాలా ప్రతిఒక్క ఓటరు రాజకీయ సంస్కరణల బిల్లుకు అనుకూలంగా 'ఔను' అని చెప్పాలి లేదా 'లేదు' అని చెప్పాలి. లేకపోతే ఓటు పూర్తిచేయకుండా ఖాళీగావుంచి తాను గైరు



జి. డి ఆర్. సోషలిస్టు యూనిటీపార్టీ ప్రతినిధివర్గ సభ్యులతో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు అమోలక్‌రామ్ నల్లమల గిరిప్రసాద్, వై. విజయకుమార్, ఎం వి. ఎన్ కపర్తీ వై. వి కృష్ణారావు, వేములపల్లి శ్రీకృష్ణ, గుజ్జుల యల మందారెడ్డి కె ప్రతాపరెడ్డి. మిగతావారు అదే వరుసలో ప్రతినిధివర్గ నాయకుడు హెర్బర్ట్. జిగెనాస్. దుబాసీ శ్రీమతి రూత్ జెరికా. కేంద్ర కమిటీ విదేశీ వ్యవహారాల విభాగంలో ఆసియా సెక్షన్ అధిపతి డాక్టర్ సిగ్‌ఫ్రీడ్ బట్‌నర్. హుయారీ స్వేర్డా జిల్లా కమిటీ ప్రధమ కార్యదర్శి ఎ ఎల్ ఎఫ్ సీన్‌గ్రేబర్. ఢిల్లీలోని జి. డి. ఆర్. రాయబార కార్యాలయంలో కౌన్సలర్ డాక్టర్ బిడర్‌మెన్. (పై చిత్రం) ఉభయ ప్రతినిధి వర్గాల చర్చలు.

అబిదా అహ్మద్‌కు సోవియట్ ఆహ్వానం

న్యూఢిల్లీ జనవరి 17

1977 వేసవి కాలంలో సోవియట్ యూనియన్‌లో పర్యటించాల్సిందిగా భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ సతీమణి శ్రీమతి బేగం అబిదా అహ్మద్‌ను సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గం ఆహ్వానించింది.

సోవియట్‌లోని మహిళావిద్యా, సాంస్కృతిక సంస్థల కార్యకలాపాలతోపాటు వ్రతుల జీవన విధానాన్ని తెలుసుకొనుటకు ఈ పర్యటన ఉద్దేశించ బడింది.

ఆర్. టి. సి.

[2వ పేజీ తరువాయి]

వరదాలని, హ్యూనాలో హోలుకళ్ళ మీద చాలా అదాయం వస్తుందని, అలానేఇప్పటి కూడా అభివృద్ధి చేయాలని, అందుకుగాను క్రొత్తగా ఏర్పాటు కానున్న ట్రావెల్ టూరిజం కార్పొరేషన్‌కు 60 లక్షల రూపాయల నిధులు కేటాయించామని కూడా చెప్పారు.

నాగార్జునసాగర్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొనే ఆర్. టి సి స్టాఫ్ ట్రైనింగు కాలేజీని ఏర్పాటు చేశామని, దాని వలన కార్పొరేషన్‌కు ఇప్పు ఎక్కువ ఆదాయమూ వస్తున్నదని, దాని భవనాలకు కూడా పది లక్షల రూపాయలు కేటాయించామని, నిర్మాణం అవుతున్న నాగార్జున సాగర్ ఇంజనీరింగు కాలేజి భవనాలను కూడా ఆర్ టి సి. తీసికొనుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా శ్రీ నరసింగరావు చెప్పారు.

సింధు నాగరికతా కేంద్రం మొహంజొదారో రామాయణగాథలోని రావణలంకా?

చారిత్రక, పురావస్తు సాక్ష్యాధారాల సమగ్ర పరిశీలనకై ప్రఖ్యాత చరిత్రకారుడు శ్రీ రాయ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 17

సింధు నాగరికతకు కేంద్రమైన మొహంజదారో పట్టణం దక్షిణ రావణునికి చెందిన స్వర్ణలంక అయివుండవచ్చునా?

ఈ అవకాశాన్ని పూర్తిగా కొట్టివేయరాదని చరిత్రకారుడు చరిత్రక ఘటనల క్రమాన్ని రూపొందించే సంస్థ డైరెక్టర్ శ్రీ యస్. బి రాయ్ అన్నారు

మొహంజదారో పట్టణాన్ని స్వర్ణలంకగా పరిగణించేందుకు అవకాశం కల్పించే పురావస్తు, సాహిత్య సంబంధమైన సాక్ష్యాధారాలు కొన్ని వున్నాయి అందువల్ల యిటువంటి సిద్ధాంతాన్ని అమాంతకల్పనగా త్రోసివేసేముందు సమగ్రమైనపరిశోధన జరపవలసి వుంటుంది.

మన చరిత్రను, గతాన్ని అర్థంచేసుకోవటంలో కాలమాన పరిస్థితులకుసంబంధించి మానవ వికాసం వుండాలి వేద కాలంనాటి చరిత్రను పశ్చిమ దేశాల శాస్త్రవేత్తలు పేర్కొన్నట్లు కేవలం హిమాలయాలకు లోబడిన ప్రాంతాలకు పరిమితం చేయరాదు వేదకాలం నాటి చరిత్ర నాగరికత మొత్తం ఆర్యానాకు సంబంధించింది. అంటే పశ్చిమాన అఫ్గానిస్థాన్ వర్తకాలు, తూర్పున యమునా నది ఉత్తరాన దక్షిణ రష్యా, దక్షిణాన అరేబియా సముద్రం వరకు ఆర్యానా వున్నది. ఈ మొత్తం ప్రాంతాన్ని ఆర్యానా అని భావించాలి ఈప్రాంతంలో ఆర్యులు స్వేచ్ఛగా తమ యిష్టం వచ్చినట్లు తిరిగారు. పశ్చిమాసియా కూడా కొంతకాలం వారు పలుకుబడిలో వున్నది.

వెనక్కి పోవాలి

క్రీస్తు శకం 1200 సంవత్సరాల నుండి క్రీస్తు పూర్వం 200 వ సంవత్సరాల వరకు గల కాలాన్ని ఇండో-ఆర్యన్ కాలంగా పరిగణించాలనే పశ్చిమ దేశాల శాస్త్రవేత్తల అవగాహన పూర్తిగా తప్పు అది కేవలం కట్టు కథ మాత్రం క్రీస్తు పూర్వం 2100 వ సంవత్సరమే నాటికి, అవసరమైతే 3100 వ సంవత్సరంనాటికి పోలిస్తుంటే ఈ స్వర్ణయుగానికిసంబంధించిన వివరాలేమిమనకు లేవు ప్రత్యేకంగా అనేక ఘటనలతో నిండుకుని వున్న క్రీస్తు పూర్వం 2030 1930 సంవత్సరాల మధ్యకాలం చాలా కీలకమైనది ఈ కాలంలోనే దేవ, అసుర యుద్ధం జరిగింది. అప్పుడే అద్యులు బ్రహ్మాండమైన వెల్లువగా ప్రవేశదారంగంలో అడుగుపెట్టారు మన గతాన్ని అర్థం చేసుకునేందుకు యీ కాలం చాలా ముఖ్యమైనది

మొహంజొదారో యుద్ధమే రామాయణ కావ్యం

రామకథ ఈ కాలంనాటి ముఖ్యమైన వాటిలో ఒకటి మొహంజొదారోను జయించేందుకు జరిగిన యుద్ధం చుట్టూరా కథను అల్లారు రామాయణం ఒక కావ్యం అనే విషయాన్ని గుర్తించాలి ఇతిహాసమైన మహాభారత దృష్టినుండి గాక మరో దృష్టితో దాన్ని పరిశీలించవలసి వుంటుంది రాముని కథకు సంబంధించి అనేకమైన భాష్యాలున్నాయి. వీటిలో భారతదేశంలో రచించిన రామ కథ చాలా గొప్పది. అయినా అది కేవలం కావ్యం మాత్రమే మొహంజొదారోను జయించేందుకు జరిగిన యుద్ధం ఘటనచుట్టు ఈ అద్భుత కావ్యాన్ని రచించటం జరిగింది వరిత్రలోదీన్ని ప్రధానమైన ఘటనగా చేసింది.

4000 వేల సంవత్సరాల క్రితం రచించిన రామ కథకు సంబంధించి చారిత్రక విషయాలు కనుగొనటం చాలా కష్టం అయినప్పటికి జాతీయ ప్రయోజనాలదృష్ట్యా దీనిని సంపూర్ణంగా పరిశీలించవలసి వుంటుంది

పాండవులకన్న (క్రీస్తు పూర్వం 1400 వ సంవత్సరం) 600 సంవత్సరాల ముందుగా రాముడనేవాడు వున్నాడు.

పరీక్షిత్తుడి నాటికి రాముని కాలానికి మధ్య 3000 తరాల తేడా వున్నది. అందువల్లనే పాండవులకు సంబంధించిన కథ ఒకే విధంగా వున్నది అయితే రాముని కథ అలాకాదు పరిన్న రూపాలలో ఈ కథ మికాన్నమండి ఇరాన్ వరకు ప్రచారంలో వున్నది అంతేగాక పశ్చిమాసియా దేశాలు, ప్రత్యేకించి ఇరాన్‌లో వున్న రామ కథను తూర్పు ప్రాంతంలో రచించకముందే రచించటం జరిగింది అందువల్లనే పశ్చిమాసియా దేశాలలో రామ కథను తిరస్కరించటం జరుగుతున్నది ఎటువంటి ఆధారాలు సహేతుకమైన సాక్ష్యాలు చూపించకుండా ఆ విధంగా తిరస్కరించటం సమంజసంగా వుండదు.

కిష్కింధ వ్యవహారం

భారతయుద్ధం (క్రీస్తుపూర్వం 1400 సంవత్సరం) జరిగిన 100 సంవత్సరాల ప్రాంతంలో నివసించిన పాణినిసింధు, తక్షశిలగణంపై సూత్రాలను రూపొందించారు.గణనథలో సింధు తెగలంటే సింధు, వర్షు, సుధుమటి, కంభోజీ, సౌత్యా, కాశ్మీర్, గంధం, కిష్కింధ ఉరస, దారదా, గండికలు వున్నాయి ఇవి అన్నీ భౌగోళిక దేశాలు ఇవి అన్ని సింధునది ప్రాంతంలోవున్నాయి. అందువల్ల పాణినికి తెలిసిన కిష్కింధ కూడ సింధునది ప్రాంతంలోగాని, సింధునదికి పశ్చిమంగా గాని వుండవచ్చును కిష్కింధయీరాడు కలత్‌గాపిలవ బడుతున్న ప్రాంతమని భావించటం పరికాక పోవచ్చును. సింధూ పాంత భౌగోళిక ప్రాంతం సంపూర్తిగా తెలసిన పాణినికి సంబంధించి యిది అచ్చితంగా కాదు.

వాదన కొరకు కిష్కింధ సింధునదికి పశ్చిమంగా వున్నదని అంగీకరించే పట్లయితే అదే వాదనకొరకు మొహంజొదారోను రావణుడి లంకగా భావించవలసి వుంటుంది ద్రావిడ భాషలలో ఒకటైన తెలుగులో లంక అంటె ద్వీపం లేక మంచి సారవంతమైన డెల్టా భూమి అనే అర్థం వున్నది అదేవిధంగా రాక్షసులకు కొన్ని సముద్ర మార్గాలున్నందున వ్రస్తుత శ్రీలంకనే రావణ లంకగా వాదించ వచ్చును

తిమింగలం వేట

ఈ వాస్తవం ప్రస్తుత వాదనలకు వ్యతిరేకం కాదు రామాయణంప్రకారం దేవతలు అసురుల యుద్ధంలో దశరథుడు కంభర మిత్రుడైన తిమిధ్వజపై పోరాడాడు. తిమిధ్వజుడు రాక్షసుడు. బహుశా ఆయన విహ్నం "తిమి" అయి వుండవచ్చును ఈ తిమి అంటే తెలుగులో తిమింగలం అనే అరం వున్నది. అందువల్ల తిమిధ్వజుడు సముద్రం ప్రక్కన నివశించి వుండవచ్చును. బహుశా హరప్పా నాగరికత వున్నట్లు కనుగొన్న మక్రాన్ ప్రాంతంలో అతను నివసించి వుండవచ్చును. ఇద్దిఘా లేక చేపలుతినేవారు యీ ప్రాంతంలోనే నివసించేవారు. వీటన్నింటి దృష్ట్యా రావణుడు బహుశా మంక్రాన్, సింధ్ సౌరాష్ట్ర లేక గుజరాతీలో ఎక్కడైనా నివసించి వుండవచ్చును. ఎందుకంటే తిమిధ్వజుడు రావణుడికిమిత్రుడు, రాక్షసులకు సముద్ర సంబంధాలు వున్నందున వారు శ్రీలంకకు సంబంధించిన వారేనని చెప్పడానికి వీలులేదు.

రావణ అనే పదం విరుదు మాత్రమే రాముడు చంపేడనే రావణుడిని దశానన లేక దశగ్రీవ అని పిలువబడేవాడు. స్వర్ణలంకకు సంబంధించిన రావణుడు నర్మదా నదిఒడ్డున నివసించే హైహయులకు మిత్రులని చెప్పవచ్చును దశగ్రీవ రావణుడు కిష్కింధ రాజ్యాధినేతఅయిన వానరరాజు వాలికి మిత్రుడు

నర్మదా ప్రాంతంలోని హైహయులకు కిష్కింధకు రావణుడు మిత్రుడైనందున రావణుని సామ్రాజ్యం బహుశా యీ రెండు ప్రాంతాలమధ్య ఎక్కడైన వుండవచ్చును.

ఒకవేళ కిష్కింధను బెలూచిస్థాన్‌లోని కలాత్‌గా పరిగణించినట్లయితే అప్పుడు రావణుని సామ్రాజ్యం సింధ్, కుచ్ లేక గుజరాత్ ప్రాంతంలో వుండవచ్చును ఈప్రాంతాన్ని హరప్పానాగరికత విస్తరించబడిన ప్రాంతాలుగా పరిగణించ బడుతున్నాయి.

రావణుడి రాజధాని మొహంజొదారో నగరమే

ఈ కారణాలన్నిటి దృష్ట్యా రావణుడి సామ్రాజ్యానికి ఒకవైపున పూనమ్‌కాన్ మరోవైపున కచ్, సౌరాష్ట్ర, గుజరాత్ వుండి వుండవచ్చును అందువల్ల రావణుడి సామ్రాజ్యానికి మొహంజొదారో రాజధాని అయివుండ వచ్చును

హరప్పా సామ్రాజ్యం రెండు సమ్మిళిత సాంస్కృతులకు సంబంధాలుగల సమ్మిశ్రమం కావచ్చును. ఉత్తర భాగంలో దాస (దానవ) సాంస్కృతి వుండవచ్చును ఈ సాంస్కృతికి పారి యూసియా (హరప్ప) కేంద్రం అయి వుండవచ్చును అలాగే దక్షిణాదిన రాక్షస సామ్రాజ్యం మొహంజదారో రాజధాని వుండి వుండవచ్చును ఈ రెండుదేశాల వారు శివపశుపతిని, ఆదిశక్తిని ఆరాధించారు.

ఈ వాదన వరైనదని చెప్పేందుకు వీలుగా కొంత పురావస్తు సాక్ష్యాధారాలు లభించాయి. బెలూచిస్థాన్ సింధురాష్ట్రాల చరిత్రపై బాగా అధ్యయనం చేసిన పిగోట్ చెప్పినదానిని పరిగణనలోకి తీసుకొనడం మంచిది మర్టల్‌ను ఉటంకిస్తూ పిగోట్ ఇలా చెప్పాడు :

వరదలకు గురైన మొహంజదారో

ఈ ప్రాంతంలో దీర్ఘకాలం పేర్కొన్న బదేబోట మొహంజదారో పట్టణంలో వున్నది. సింధునది నాలాపుపుమధ్య ఇది వున్నది ఇటీవలికాలం వరకు ఈ ప్రాంతం తచు వరదలకు గురి అవుతూనే వున్నది. సుదీర్ఘమైన అనట్టి నిర్మాణం ఆర్యానా వరదలను విరోధించింది.

ఒక మెట్ట పొడవునా ఆనాటి వరద కట్ట యిప్పటికి వున్నది ఈ ప్రాంతంలో అనేకసార్లు వరదలు వచ్చినట్లు త్రవ్వకాలు స్పష్టంగా రుజువుచేశాయి ఈ వరదల వలనే పునాదులు 30 అడుగుల లోతున వున్నాయి పూర్వపు కాలంలో మొహంజదారో పట్టణం ఎడమవైపు భాగం వరదల వల్ల కొట్టుకుపోయిన సాక్ష్యాధారాలు కూడ కొన్ని వున్నాయి.

ప్రస్తుత వాదనలు తెలియని దశలో పిగ్గాట్ చెప్పిన అంగాలు మొహంజదారో ఒక ద్వీపనగరమనే విషయాన్ని తెలియ చేస్తుంది.

అలాగే దేశ కథనకుముందు ప్రముఖ సింధ్ పొడుడైన రాయన్స్ లాంబ్రిన్‌లు సింధ్ ప్రాంతానికి సంబంధించి తీవ్రమైన అధ్యయనం చేశారు. క్రీస్తు పూర్వం 3000 సంవత్సరం నుండి అధునాతన కాలం వరకు సంభవించిన వరదలు తడిసరమై వాటిపై వారిద్దరు పరిశోధనలు చేశారు.

పంజాబ్, సింధ్ ప్రాంతంలో నదీ పరీవాహక ప్రాంతం చాల వెడల్పుగా వున్నదనోవెన్సింటిస్మిత్ సూత్రాన్ని రైన్స్ తన నివేదికలో ధృవీకరించారు. కొన్ని సందర్భాలలో నది ప్రవహించే ప్రాంతం కొన్ని మైళ్ళ వెడల్పువున్నది సింధునది పరీవాహక ప్రాంతాన్ని చూసించే పటాన్నిహడ ఆయన తయారు చేశాడు. మొహంజదారోకు పశ్చిమాన సింధునది ప్రవహించి వుండవచ్చునని యీ పటం తెలియచేస్తుంది. ఫలితంగా మొహంజదారో అనేకసార్లు వరదలకు గురిఅయింది.

మొహంజదారో చుట్టూ పెద్ద ఆనకట్టదాతఈవిషయాన్నేరుజువుచేస్తున్నాయి అందువల్లపురాతన కాలంలో వర్షాలువచ్చినప్పుడు యీ పట్టణం ఒక ద్వీపంగా కనిపించి వుండ వచ్చును.

మొహంజదారో నాగరికతకు సంబంధించిన అన్ని అంశాలను సమూలంగా పరిశీలించినప్పుడు పైన పేర్కొన్న వాదనను అమోదించవచ్చును. లేక తిరస్కరించ వచ్చును.

రామాయణంపట్ల భిన్న ధోరణులు

ప్రస్తుతం రామాయణంవల్ల 3 రకాల పైఖరులున్నాయి అవి సుమేరియన్, ఇరానో-ఆర్యన్, ద్రవిడియన్ పైఖరులు, పైన వివరించిన వాదన ద్రావిడియన్ చరిత్రకారులైన హనాన్,ఎల్పోలా మతదేవనల అభిప్రాయాలకు దగ్గరగా వుండవచ్చును. అయితే యీ విషయం తుదిగా నిర్ధారింపవలసి వుంటుంది ఈ విషయమే నిర్ధారణ అయినట్లయితే రావణుడు ద్రావిడులకు దగ్గర వాడని చెప్పవచ్చును. ఆ విధంగా అయి వుండవచ్చును. దీనికైనా యింకా రుజువు చేయవలసి వున్నది.

మొహంజదారోలో లభించిన సీళ్లపై వున్న భాష గాదిక్ అని చెప్పవచ్చును ఎందుకంటే ఆ సమయంలో ఇరాన్ ఒక్కటే హరప్పకు చేరువలో వున్నది

ఈ సీళ్ళపై వున్నవాటిని చూసినట్లయితే వాటిని ధనవంతులు మాత్రమే ఉపయోగించే వారని, సామాన్య ప్రజలు ఉపయోగించే వారు కాదని భావించవలసి వుంటుంది.

ముఖ్యమంత్రుల సమావేశం

(1వ పేజీ తరువాయి)

దృక్కోణాన్ని ముఖ్యమంత్రులు రూపొందించాలి అని శ్రీమతి గాంధి అన్నారు. పని చేయడంప్రారంభించాలి,కాని పనిచేయకుండా వుండడానికిసాకులుచూపరాదు అన్నజవహర్‌లాల్‌నెహూ మాటలను శ్రీమతి గాంధి ఈ సందర్భంగా ఉటంకించారు

20 అంశాల కార్యక్రమం అమలు పట్ల ప్రజలు ఎన్నో ఆశతో వున్నారు దీనిని అమలు జరపడంలో ఎలాంటి సందిగ్ధత వుండరాదు.

ధరల పెరుగుదల

ఇటీవల ధరలు పెరగడం సహజంగానే ఆందోళనకలిగిస్తుంది. అయితే1973-74లో వున్న పరిస్థితికి ప్రస్తుత పరిస్థితికి తేడా వుంది. భాద్యతైలాలు, వత్తి మొదలైన వస్తువులలో కొద్దిపాటి కొరతను పట్టాన్యాపారులు తమ స్వంత ప్రయోజనాలకై వినియోగించుకో జూస్తున్నారు ఈ విషయంలో భాద్యతైలాలను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది.

పట్టా వ్యాపారులపై పకాలంలో దర్యాప్తు తీసుకోవడం మాత్రమే గాక మొత్తం జాతీయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని విధానాలను అమలు జరపాలి. అప్పుడు మాత్రమే యిటీవల పెరుగుతున్న ధరలను మనం నిరోధించగలం.

జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వివిధ ప్రాంతాలు,గ్రూపులు సాధించినస్వల్ప కాల విజయాలు ఏమి సహాయం చేయకపోగా యిబ్బందులను మరింత పెంచాయని మనం 1974 లో గుర్తించాం.

కొద్దిపాటి కొరతను దృష్టిలో వుంచుకొని కొన్ని రాష్ట్ర వర్తకులు పట్టా వ్యాపారులపైగాక అంతరాష్ట్ర రవాణాపై ఆంక్షలు విధించడం విధాకరం.

గ్రామీణ పరపతి

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార పరపతి సంఘాలు రైతులసేవా సంఘాలను ఎటిష్టంవంతం చేయాలి.

భూసంస్కరణల అమలుకుసంబంధించిన గణనీయమైన పురోగతి సాధించాం ఇంకా అనేక ప్రాంతాలలో యింకా చేయాల్సింది చాలా వుంది. అనేకచోట్ల భూసంస్కరణల అమలుకు లక్ష్యంగా పెట్టుకున్న గడువులను పొడిగించడం జరుగుతోంది ఈ జాప్యానికి గల కారణాలను పరిశీలించాలి

భూమి సంపత్తి కేవలం మొదటి తర్కమాత్రమే. భూమిపొందిన చిన్నరైతు ఏమి చేస్తున్నాడన్నదికూడా అంతే ముఖ్యమైనది నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడానికి దబ్బుకోసం పిర్యాదులపై ముఖ్యమంత్రులు పరిశీలించాలని శ్రీమతి గాంధీ తుదిగా నిర్ధారించవలసి వుంటుంది ఈ విషయమే నిర్ధారణ అయినట్లయితే రావణుడు ద్రావిడులకు దగ్గర వాడని చెప్పవచ్చును. ఆ విధంగా అయి వుండవచ్చును. దీనికైనా యింకా రుజువు చేయవలసి వున్నది.

మొహంజదారోలో లభించిన సీళ్లపై వున్న భాష గాదిక్ అని చెప్పవచ్చును ఎందుకంటే ఆ సమయంలో ఇరాన్ ఒక్కటే హరప్పకు చేరువలో వున్నది

ఈ సీళ్ళపై వున్నవాటిని చూసినట్లయితే వాటిని ధనవంతులు మాత్రమే ఉపయోగించే వారని, సామాన్య ప్రజలు ఉపయోగించే వారు కాదని భావించవలసి వుంటుంది.

పారిశ్రామిక వృద్ధి

పారిశ్రామిక రంగ పరిస్థితికి సంబంధించి ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో వృద్ధి పెరిగింది వృద్ధాపక శక్తి వినియోగం మెరుగు పడింది. ఉత్పత్తిని పెంచడంలో కార్మికులు బ్రహ్మాండంగా సహకరించారు అయినా వత్తి బోనస్ వంటి కొన్ని పరిశ్రమలలో కొన్ని యిబ్బందులున్నాయి. వాటిని పరిశీలించడం జరుగుతోంది

యాజమాన్యంలో కార్మికుల ప్రాతినిధ్యం పథకాలను ఆమోదించి అమలుజరపడంపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలి

భావోద్రేకంతో వ్యవహరించే విద్యార్థులు యువకులవంటి వర్గాలకు చెందిన సమస్యలు ఏమైనా వున్నటయితే వాటిని వెంటనే పరిష్కరించడానికి ముఖ్యమంత్రులు వ్యక్తిగతంగా పూనుకోవాలి.

కొన్ని రాష్ట్రాలలో ధాన్యం కొద్దిగా దెబ్బ తిందనే సాకుతో భారత ఆహార సంస్థ కొనుగోలు చేయకుండలేదని ఆ ధాన్యం వెంటనే పనికివచ్చే విధంగానే వుండడంతో ప్రయివేట్ సంస్థలు అధిక లాభాలు సంపాదించడానికి వాటిని చౌక ధరలకు కొనుగోలుచేయడానికి ముందుకొస్తున్నట్లు వార్తలందుకున్నాయి. ఈ పరిస్థితిని నిరోధించేందుకుకొన్ని తక్షణ చర్యలు రూపొందించాలి అని ఆమె సూచించారు.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమం గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి నిర్బంధ పద్ధతులు పనికిరావు.

జాతీయ జనాభా విధానం ఒక సహేతుకమైన దృక్పథం కల్గిన విధానం అత్యంత జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం పశ్చిమత్వం దీనిని అమోదించింది.

ఈ కార్యక్రమం అమలులో గణనీయమైన పురోగతి వున్నప్పటికీ క్రింది స్థాయిలోకొన్ని అంగీకారయోగ్య పద్ధతులు అవలంబించడం జరుగుతోంది.

ఈ విషయంలో ఎలాంటి నిర్బంధం చేయరాదని మనం స్పష్టంచేయాలి దీనిని ఉల్లంఘించిన వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలి

ఎందుకంటే యిలాంటి చర్యలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోక పోగా దెబ్బతీస్తాయి

రిల్లి, విద్య ఆరోగ్య సర్వీసుల విస్తారణకు రాష్ట్రాలు మరింత శ్రద్ధ వహించాలి.

"నిధులు మరిన్ని మనవద్దవుంటే"

భీమా కంపెనీ మదుపు పెట్టే నిధులు ముఖ్యంగా పట్టాదారులు చెల్లించిన ప్రీమియం మొత్తాలే అయివుంటాయి. యీ నిధులపైన, పట్టాదారుకు హక్కువుంటుంది. ఏమంటే, వారు చెల్లిస్తున్న ప్రీమియం మొత్తాలను వారి పాలసీగడువు ముగియగానే చెల్లించాల్సి వుంటుందికదా ఈ నిధులు, 'ధర్మకర్తృత్వ నిధులు' వంటివి కనుక, పట్టాదారుల క్షేమందృష్టిగా కలిగిన విధంగా మదుపుపెట్టబడాలి అత్యంత శ్రద్ధాసక్తులతో పట్టాదారుల శ్రేయస్సు కాపాడాలంటే భీమా నిధుల మదుపుపై మనం ముఖ్యంగా గుర్తుంచు కోవలసిన మౌలిక సిద్ధాంతం ఒకటుంది అదేమంటే మదుపు పెడుతున్న మూలధనం మీద ఆదాయం హెచ్చుగా ఉండటమేగాక ఆ మదుపు కూడా పూర్తిగా భద్రతాయుతమైనది అయివుండాలి

చట్టపు రక్షణలు

ఆ కారణాన, భీమానిధుల హెచ్చు పరిమాణం (దృష్ట్యాకూడా) జీవిత భీమాని క్రమానుగత వ్యాపారంగా జరుపుతున్న రమారమి అన్ని దేశాలలోనూ భీమా నిధుల మదుపుని క్రమపరిస్తూ చట్టాలెన్నో తయారుచేశారు అయా దేశాల సాంఘిక దృక్పథం ఆశయాలపై యీ చట్టాలు చాలావరకు తయారు చేయబడ్డాయి భారతదేశంలో జీవిత భీమా వ్యాపారం 1956 లో జాతీయం చేయబడి "భారత జీవితభీమా సంస్థ" అ వ్యాపారంచేసే కైక సంస్థగా ఏర్పడింది జాతీయకరణ చేయడంలోని ప్రధాన లక్ష్యాలలో ఒకటేమిటంటే భీమా చేస్తున్న ప్రజల పొదుపు మొత్తాలను సమీకరించి వాటిని ప్రజాంగానికి మళ్ళించడం, అలా మళ్ళించిన మొత్తాలలో పట్టాదారుల క్షేమం, రక్షణా అనేవి దెబ్బతినకుండా చూస్తూ దేశపు త్వరిత తి ఆర్థిక సాంఘిక అభివృద్ధికి కృషి చేయడం దేశంలోనల్లా ఏకైక పెద్ద మదుపుదారు అయిన జీవితభీమా సంస్థ తన నిధులను దేశంలోని నాలుగు దెసలనుండి సమీకరించి కనక, తన మదుపు ధానం ద్వారా దేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరగటం చూసే బాధ్యత కూడా జీవితభీమా సంస్థదే వుంది

అందుకనే జీవిత భీమాసంస్థ తన నిధుల మదుపు విధానాన్ని స్థిరీకరిస్తూ పట్టుపట్టాలు కొన్ని ప్రభుత్వం నిర్ణయించింది కార్పొరేషన్ తన నిధులలో కనీసం 25 శాతం వరకూ కేంద్ర ప్రభుత్వపు "సెక్యూరిటీ"లలోని కిస్తులు పండు"లకూ, మరి 25 శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ పొందిన "సెక్యూరిటీ తరహా"లలో, మరో 25 శాతం ముందు పేర్కొన్న "సెక్యూరిటీ"లతో మరియు లేక సాంఘిక ప్రయోజనాల దృష్టితో తలపెట్టిన గృహ నిర్మాణ పథకాలు, మురుగునీటి పారుదల విద్యుత్ వగైరా జన బాహుళ్య ప్రయోజన పథకాలలోగాని మదుపుపెట్టాలి "కంట్రోల్డ్ ఫండ్"గా పిలువబడే నిధులలో రమారమి 13 శాతం వరకు కార్పొరేషన్ వారి 'మదుపు'కి అభివృద్ధి దృష్ట్యా "ప్రయివేటు రంగంతోపాటు మిశ్రమ రంగాలలో కార్పొరేషన్ 12 శాతం వరకూ మాత్రమే తన "కంట్రోల్డ్ ఫండ్ నిధులను మదుపుపెట్టగలదు

ఈ మదుపు విధానం కూడా పట్టాల మదుపు అక్షరాలనే వుంటుంది ఆ పట్టాల లక్ష్యమేమంటే, మదుపు నిధుల రక్షణపై డిబెంచర్లపైవడీ రేట్లు అదుపూ, షేర్లపై యిచ్చే 'డి డెండ్లు' పరిమితి అయి వుంటుంది. సంఘంలో భాగస్వాము లయిన పట్టాదార్ల శ్రేయస్సుతో, పట్టాదార్ల మదుపు విధానాన్ని దానిపైన లాభాలనను ముడివేసి ఏకతాటిపై నడిపించడం యీ పట్టాల ప్రధాన లక్ష్యం పట్టాదార్లదృష్టితో పరికిస్తే కార్పొరేషన్ మదుపు విధానంపైన పట్టాలు వారి పొదుపు నిధులపైన తగు విధంగా రాబడి అంటే 'బోనస్' వుండేలా తయారు చేయాల్సి వుంది

అంతేగాదు ఆనిధుల సంపూర్ణ రక్షణా భద్రతా కూడా ఆ పట్టాలు పరికించవలసిన విషయాలు ఇదిలా వుండగా, కార్పొరేషన్ వారి నిధులలో 75 శాతం వరకూ సాంఘిక ప్రయోజన కార్యక్రమాలలో ప్రణాళికల్లో వాటికై కృషిచేసే వివిధ సాంఘిక రంగాలలోనూ మదుపు పెట్టి వుండడం ద్వారా, సామాజికాభివృద్ధికి కృషి జరుగుతోంది ఇలా అంటే కార్పొరేషన్ కంట్రోల్డు నిధులలో ముందు చెప్పిన నిధులలో 12 శాతం మదుపు నిధులు సాంఘిక ప్రయోజనానికి వుపయోగింపబడుతుంటేదని కాదు, దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే పబ్లిక్, ప్రైవేట్ రంగాలలోని పరిశ్రమలలో పైచెప్పిన 1 శాతం మిగులు నిధులనూ కార్పొరేషన్ వినియోగిస్తుంది ఇక్కడ చూడాల్సింది ఏమంటే 75 శాతం నిధులు హెచ్చుగా సాంఘిక ప్రయోజనకారమైన ప్రణాళికల్లో వినియోగింపబడ్తుంటే,12శాతం మాత్రమే అంత ఎక్కువ సాంఘిక ప్రయోజనం దృష్టి లేని పబ్లిక్ ప్రైవేటురంగాలలో వినియోగిస్తున్నవనే [illegible] ఎలావుంది ఈ కిందట పేర్కొనడం జరిగింది పరికించండి

ఇచ్చిన అంకెలు కోట్ల రూపాయలని గమనించాలి.

మదుపు పెట్టబడిన మొత్తాలు

	దేనికో					నాటికి
	31.12.57	31.3.66	31.3.73	31.3.74	31.3.75	31.3.76
ప్రభుత్వ సెక్యూరిటీ వగైరాలలో	124	505	925	1040	1175	1305
విద్యుత్‌రంగాన రు 50 లక్షలకు తక్కువ	36	353	417	484	557	
గృహనిర్మాణరంగాన	—	100	306	353	414	494
మంచినీటిసరఫరా & డ్రైనేజీపథకాలలో	—	11	33	103	122	153
క్షేత్రాభివృద్ధి బ్యాంకుల్లో సంవదార	4	31	101	111	126	141
సహకారసంఘాల్లో	—	2	7	9	10	13
పారిశ్రామికవాడల్లో	—	1	3	3	4	6
బాండ్లు షేర్లు ఆర్థిక సంస్థలవి	4	21	42	46	61	74
మొత్తం సాంఘిక పరమైన	132	707	1820	2082	2396	2713
సంస్థారంగాన	69	185	180	275	322	349
ఇతరములు	171	54	65	67	55	54
భారతదేశంలోమొత్తం	372	946	2145	2424	2773	3100

సాంఘిక ప్రయోజనరంగం

చేతనున్న కరెన్సీ నోట్లు బ్యాంకులో వేసుకున్న సొమ్ము ఎంత భద్రతగలవో, అంతే భద్రతగలవి ప్రభుత్వ సెక్యూరిటీలు ఆ కారణానే ప్రసంద వ్యాప్తంగా భీమా కంపెనీలు తమ నిధులను ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలులో మదుపు పెడ్తాయి మనదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ప్రణాళికల ద్వారా ప్రగతి సాధించదలపెట్టిన క్షణాన అవసరమైన నిధుల సేకరణలో భీమా పరిశ్రమ నుండి ప్రభుత్వం హెచ్చుగా మొత్తాలను ఆశించడం సహజమే. ప్రస్తుతం కార్పొరేషన్ ప్రభుత్వ సెక్యూరిటీలో రు. 1300 కోట్లను మదుపు పెట్టిందన్న విషయం పైనిచ్చిన సంఖ్యల పరిశీలనవల్ల తేటతెల్లమవుతుంది ప్రభుత్వానికి మదుపు పెట్టిన కార్పొరేషన్ నిధులు చివరకు దేని కొరకు ఖర్చవుతున్నాయి! అనేది పరిశీలించగం అంతగా పీలుకాకున్నా, దేశ పునర్నిర్మాణ కృషిలోనే చాలా వరకు ఆ నిధులు వెచ్చించడం జరుగుతోందని ఎవరైనా నమ్మవచ్చును. ప్రభుత్వపు కొత్త సెక్యూరిటీల విడుదలను ప్రధానంగా కొనేవారిలో, క

ఉగ్రదిక్తోపశమనమే ప్రగతికి రాచబాట

ప్రపంచ శాంతిశక్తుల మహాసభ ప్రకటన

మాస్కో, జనవరి 17

ఉగ్రదిక్తోపశమనమార్గమే శాంతికీ, ప్రగతికి రాచబాట అని నిన్న యిక్కడ ముగిసిన ప్రపంచ శాంతిశక్తుల మూడురోజుల మహాసభ ప్రకటించింది

మహాసభ వియమించిన 13 గ్రూపులలో జరిగిన చర్చల ఆధారంగా మహాసభపై ప్రకటన చేసింది. అయుధ పోటీని అంతం చేయాలనీ, యుద్ధాలను నివారించాలనీ ఉగ్రదిక్తోపశమనాన్ని తిరుగులేనిదిగాను, మొత్తం ప్రపంచానికి వర్తించేదిగానూ చేయాలని అందుకు కార్యాచరణను చేపట్టాలని మహాసభ ప్రకటన తెలిపింది.

ఈ మహాసభకు 110 దేశాల నుండి కనీసం వంద మంది ఏళ్ళిన్న రాజకీయాభిప్రాయాలుగల ప్రతినిధులు వచ్చారు.

నూతన సంస్థ అయిన శాంతి శక్తుల అంతర్జాతీయ సమన్వయసంస్థ అధ్యక్షులుగా ప్రపంచ శాంతి సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ చంద్రమ మహాసభ ఎన్నుకొన్నది నూతన సంస్థకు అన్ని ఖండాలనుండి 18 మంది ఉపాధ్యక్షులను ఎన్నుకొన్నారు. వీరిలో ఒకరు భారత్‌కు చెందిన శ్రీ వి పి సాథే [ఎం. పి.]

ప్రజాస్వామ్య రక్షణకు ఆత్యయిక పరిస్థితి తప్పని సరైంది

మాస్కోలో శ్రీ సాథే వెల్లడి

మాస్కో, జనవరి 17

భారతదేశంలో ప్రజాస్వామ్య రక్షణకు, అభివృద్ధి నిరోధకుల కుట్రలను భగ్నం చేసేందుకు ప్రధాని శ్రీమతి గాంధీ ఆత్యయిక పరిస్థితి ప్రకటించవలసి తప్పనిదైందని యిక్కడ జరుగుతున్న ప్రపంచ శాంతి యుతి శక్తుల మహాసభలో కాంగ్రెసు నాయకులు శ్రీ వి. పి సాథే (యం పి.) తెలియజేశారు.

"ఉద్రిక్తతల సడలింపు మానవ హక్కులు" అన్న అంశంపై అయన ప్రసంగిస్తూ "వారి యదుట ఈ పర్యాయ తీసుకొనకుండా వున్నట్లయితే చిలీలోను బంగ్లాదేశ్‌లోను జరిగిన ఘటనలు పునరావృతమయ్యేవి, యీ రోజు మీరుకూడా విచారాన్ని వ్యక్తం చెయ్యవలసి వచ్చేది" అని అన్నారు

భారతదేశంలో రాజకీయ కైదీలు మానవ హక్కులను ఉల్లంఘించిన కారణంగా వారిని అరెస్టు చెయ్యటం జరిగిందా అని దేశీయ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు శ్రీ సాథే ఈ విషయం తెలిపారు.

కుట్ర

సామ్రాజ్యవాదులు భారతదేశంలోని వారి అనుయాయులు జరిపిన కుట్రను వివరిస్తూ రాజ్యాంగంమేరకు మితవాదులయినవర్గాలు చేపట్టడం జరిగిందని, అంతరంగిక విధ్వంసాన్ని అరికట్టడానికి రాజ్యాంగానికి అదికార ముందని శ్రీ సాథే చెప్పారు. ప్రధాని తీసుకున్న చర్యలను గట్టిగా సమర్థిస్తూ, "నాకు హెచ్చరికలేకార్పస్ కావాలా లేక దేశ సమైక్యతా అన్నపుడు నేను దేశ సమైక్యతకే నిలబడతాను" అని అబ్రహంలింకన్ చెప్పిన మాటలను శ్రీ సాథే పేర్కొన్నారు.

గవర్నర్‌తో కరుణానిధి భేటీ

మద్రాసు జనవరి 17

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ యం కరుణానిధి నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను కలుసుకున్నారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని చర్చించినట్టు తరువాత ఆయన సమాదార్‌కు తెలిపారు.

ఎం పి.సి.సి. లో విలీనానికి బి.పి.సి.సి. తీర్మానం

బొంబాయి జనవరి 17

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్‌తో విలీనం కావాలని, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడొక తీర్మానాన్ని అంగీకరించింది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కోరికను అంగీకరించి విలీనంకావడానికి తగినచర్యలు తీసుకోవాలని ఆ తీర్మానంలో ఎ ఐ సి.సి. ని కోరారు.

తీర్మానం చర్చలు లేకుండానే ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఎ పి సి.సి. శాశ్వత అధ్యక్షులు డాక్టర్ యం. ఆర్ వ్యాస్ పత్రికల వారికి తెలియజేశారు

డాక్టరు వ్యాస్ అధ్యక్షత వహించారు. ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజుకూడా హాజరయ్యారు.

శ్రీ వి వి రాజు పత్రికల వారితో మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని కార్యవర్గం ముందు వుంచటం జరుగుతుం దన్నారు ఇది రాష్ట్రంలో రాజకీయ ఐక్యతను పటిష్టం చేస్తుం దన్నారు

గత ఆదివారం విజయవాడలో జరిగిన ఆర్. టి. సి. క్రీడోత్సవాల సందర్భంగా గౌరవవందనం స్వీకరిస్తున్న రాష్ట్ర రవాణామంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య, ఆర్. టి సి జాయింట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. పి. వి. అనంతనుకూడా చిత్రంలో చూడవచ్చు.

ఖాద్యతైలాల ధరల అదుపుకు విరివిగా దిగుమతులు: కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 17

ప్రస్తుతమున్న ఖాద్యతైలాల కొరతను నివారించేందుకూ, దేశంలో పెరుగుతున్న ఖాద్యతైలాల ధరను అరికట్టేందుకు స్వేచ్ఛాలైసెన్సింగ్ పద్ధతి క్రింద ఖాద్యతైలాలు, నూనె గింజలను విరివిగా దిగుమతి చేసుకునే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

వనస్పతి పరిశ్రమలు వినియోగిస్తున్న దేశీయ ఖాద్యతైలాలలో 10 శాతం కోత విధిస్తున్నట్లు కూడా యిదే సమయంలో ప్రభుత్వం ప్రకటించింది వనస్పతి పరిశ్రమ అవసరాలను ప్రస్తుత నిల్వల నుండి, దిగుమతులద్వారా ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ప్రత్యేక అంశంగా తీసుకొని తీర్చుతుంది

ఖాద్యతైలాల అంతర్రాష్ట్ర రవాణాపై ఎటువంటి పరిమితులు విధించరాదని రాష్ట్ర ప్రభుత్వాలను యిదే సమయంలో కేంద్రం ఆదేశించింది అత్యవసర నిల్వదారులు, కొరతను ఆసరాగా తీసుకొని వ్యవహరించే దారి వల్ల కఠినంగా వ్యవహరించాలని కోరింది. వినియోగదారులకు నేరుగా ఖాద్యతైలాలను సప్లయి చేసేవారికీ, నూనె ఉత్పత్తిచేసే వినియోగదార్లకు నేరుగా సప్లయిచేసేవారికీ, నూనె ఉత్పత్తి దారులకు లేదా దానిని వినియోగించే వారికానికి అనుగుణంగా మిశ్రమంగా రూపొందించేవారికి స్వేచ్ఛా దిగుమతులు అందచేయ బడుతాయి ఈ సౌకర్యం వనస్పతి యూనిట్లకుగానీ, సబ్బు పరిశ్రమకుగానీ వుండదు

వేరుశనగ, వేరుశనగ, నూనె ప్రొద్దు తిరుగుడు గింజలు, కుసుమలు, కుసుమ నూనెలు ఈ పద్ధతి పు దిగుమతి విధానం క్రిందకి వస్తాయి దిగుమతి చేసుకొనే ఖాద్యతైలాలు, నూనె గింజల సరఫరా రవాణాకు తగిన ఏర్పాట్లను ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌నూ, రైల్వే మంత్రిత్వ శాఖ చేశాయి.

తిరుపతిలో జౌళి మిల్లు

యన్. టి. సి. నిర్ణయం

న్యూఢిల్లీ జనవరి 17

నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ నేడు కొత్త తరహాపెట్టిన మూడు మిల్లులలో ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో ఒకటి ఉత్తరప్రదేశ్ సుల్తాన్‌పూర్ జిల్లాలో మరొకటి నిర్మించడానికి నిర్ణయం జరిగింది.

తిరుపతిలో యిదివరకే కార్పొరేషన్ ఒక స్పిన్నింగ్ మిల్లును కలిగివుంది.

మూడవ మిలుకు నెల లోపుగా స్థల నిర్ణయం జరుగుతుందని కార్పొరేషన్ మానేజింగ్ డైరెక్టరు శ్రీ వి. ఎన్ బహల్ నేడు యిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు

ఈ రెండు మిల్లులు ఏర్పాటు వల్ల ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు సుల్తాన్‌పూర్ జిల్లా పరిసర ప్రాంతాల్లో చేనేత మగ్గాలున్నాయని తెలిపారు. రెండు మిలులకు డి. 20 కోట్ల ఖర్చు అవుతుందని అందనా వేసినట్లు ఆయన తెలిపారు.

బొంబాయిలో స్వంతడిజైన్ స్టుడియోను కాన్పూర్‌లో శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు శ్రీ బహల్ చెప్పారు

'పూనా హెరాల్డు' పత్రిక సంపాదకులు శ్రీ డేవిడ్ మరణం

పూనా జనవరి 17

ఆంగ్ల దినపత్రిక 'పూనా హెరాల్డు' సంపాదకులు భారత హాకీ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ అజిత్ డేవిడ్ నేటి సాయంకాలం గుండెపోటుతో మృతి చెందారు.

ఆయన వయస్సు 47 సంవత్సరాలు.

బైరన్‌పల్లిలో స్వాతంత్ర్యయోధుల స్మారక స్థూపం

జనగాం జనవరి 17

జనగాం తాలూకా బైరన్‌పల్లి లో స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన స్వాతంత్ర్య సమయోధుల స్మారక స్థూపాన్ని నిర్మించాలని నిర్ణయించారు

తాలూకా స్వాతంత్ర్య సమయోధుల సంఘం అధ్యక్షులు శ్రీ సి హెచ్ లక్ష్మీనారాయణ ప్రధానకార్యదర్శులు శ్రీయుతులు జి మోహన్ రెడ్డి యన్. ఎర్రయ్య ఈనెల 9న ఆ గ్రామాన్ని సందర్శించి స్మారక స్థూపం ఏర్పాటుకు అనువగు స్థలాన్ని ఎంపిక చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ వి నరోత్తమరెడ్డి స్థూపం నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని అంతటిని భరించటానికి తన సంసిద్ధతను తెలియ జేశారు

ముఖ్యమంత్రి వరదబాధిత నిధికి విరాళం

తాలూకా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఈ నెల 7 వ తేదీన సమావేశమై స్వాతంత్ర్య యోధులు వచ్చే పెన్షన్ లో 1 శాతాన్ని ముఖ్యమంత్రి వరద బాధిత సహాయ నిధికి విరాళంగా యివ్వాలని నిర్ణయించారు జిల్లా సంఘం అదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు సమావేశానికి 101 మంది స్వాతంత్ర్యయోధులు హాజరయ్యారు.

జిల్లా సంఘం రూపొందించిన కార్యక్రమాన్ని కార్యదర్శులు సమావేశంలో వివరించారు.

పై నిర్ణయం మేరకు రు. 850 ల విరాళాన్ని డిప్టి రూపంలో ఈ నెల 11 న వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీకె విశ్వనాథంకు అందజేశారు.

అమెరికన్ల అరెస్టు

లాస్ ఎంజిల్స్ : మెక్సికోలోని సోవియట్ రాయబార కార్యాలయం అధికారులకు రహస్యాలు అందచేసేందుకు ప్రయత్నిస్తున్నారనే నేరంపై యిద్దరు అమెరికన్‌లను యఫ్ బి ఐ అరెస్టు చేసింది.

గిల్మోర్ కాల్చివేత

సాల్ట్ లేక్‌సిటి (యుటా), జనవరి 17

గారీగిల్మోర్‌ను తుపాకి దళం నేడు కాల్చి చంపేసింది:

అమెరికాలో మరణ దండన పునరుద్ధరించిన తర్వాత గత పదేళ్ళలో శిక్ష అమలు జరగడం యిదే ప్రథమం

గిల్మోర్‌కు మరణదండన అమలు చేయరాదని ప్రకటిస్తూ పలువురువిరసన ప్రదర్శకులు నగరానికి పెద్ద సంఖ్యలో వచ్చారు కోర్టులలో చివరి క్షణం దాకాలు చేసిన విజ్ఞప్తులు, ఇంజక్షన్‌లు నిరాకరించబడ్డాయి

గిల్మోర్ చివరి క్షణాలను ప్రశాంతంగా గడిపినట్లు కనిపించాడు తుపాకి దళం కాల్పులు చేసే టప్పుడు కూచోపలసిందిగా జైలర్లు చెప్పారు. కాని కదలదలచానని గిల్మోర్ అన్నాడు జబ్బుతో ఉన్న అల్లుడికి తన సిట్యూటర్ గ్రాండ్ హాజరిస్తానన్నానని, కూచున్నపుడు కాల్చేస్తే అ గ్రాండ్ దెబ్బ తినవచ్చునని గిల్మోర్ వాదించాడు మరణ శిక్ష ఎలా అమలు జరిగిందో తెలియరాలేదు.

అనేక హత్యలకు గిల్మోర్ కారకుడు కోర్టులు అతనికి సాధ్యమైనంత తీవ్రశిక్షను విధించాయి జైల్లో ఉన్నపుడు అతను అత్యహత్యకు అనేకసార్లు యత్నించాడు

నిన్న మరణశిక్షకు నిరసనగా జరిగిన సభలో 200 మంది పాల్గొన్నారు. అనేక మంది విలేకరులు కెమెరామెన్ వచ్చారు

మరణదండన వ్యతిరేకోద్యమ నాయకుడు హెచ్ విస్వార్డ్ బెల్ల ఇలా అన్నాడు.

"అమెరికా అంటే హింసాపూరిత సమాజమని ప్రపంచమంతటా అప్రతిష్ఠ ఉంది. ఈ అప్రతిష్ఠ ఇలా సాగిందాల్సిందేనా అన్నదే సమస్య..మన చరిత్రా రక్తం కాల్వలై పారలేదా: మరణదండనలు హత్యకంటె ఘోరం"

సాంకేతిక పరీక్షల ఫీజుల హెచ్చింపు

హైదరాబాద్, జనవరి 17

సాంకేతిక విద్యా డైరెక్టరేట్ నిర్వహించే అన్ని పరీక్షలకు ఫీజులు హెచ్చించే విషయమై ప్రస్తుతం వున్న ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది.

లియర్ పైపురైటింగ్, షార్టుహ్యాండ్ పరీక్షలకు రు. 8 నుండి రు. 12 కు, హయ్యర్ పైపు, షార్టుహాండు పరీక్షలకు రు. 15 నుండి రు 20 పెంచాలన్న ప్రతిపాదన వుంది. పోస్టేజి తదితర ఖర్చులు పెరిగినందువల్ల ఫీజులు హెచ్చించాలని ప్రతిపాదన చేశారు. ఈ హెచ్చింపు ప్రభుత్వం అంగీకరించినట్లయితే అభ్యర్థులకుదరఖాస్తులు ఉచితంగా సరఫరా చేస్తారు పాస్, ఫెయిల్ అనే విషయంలో నిమిత్తం లేకుండా మార్కులు జాబితాలు, అరికిసర్ సర్టిఫికెట్లు వుచితముగా రిజిష్టర్డు పోస్టులో పంపిస్తారు.

ప్రస్తుతం విద్యార్థులు దరఖాస్తులకు, 25 పైసలు, మార్కులజాబితాలకు రు. 2 చెల్లించాలన్నా అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది

ఈ సంవత్సరం మే మాసంలో జరిగే వివిధ పరీక్షలకు 7 వేల మంది అభ్యర్థులు హాజరు కానున్నారు

ఈ మేరకు ఫిబ్రవరి అయిదున ఒక ప్రకటన విడుదలవుతుంది. అయితే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గత డిసెంబరులోనే ఫీజులు చెల్లించారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ లక్ష్మణదాసు విడుదల

మద్రాసు, జనవరి 17.

డి. ఎం. కె పార్లమెంటు సభ్యుడు శ్రీ టి ఎస్ లక్ష్మణదాసు ఆ పార్టీకి చెందిన మరో 9 మంది ముఖ్యులను ఈ నెల 12 వ తేదీన కడలిలో చేసినట్లు నేడిక్కడ అధికార ప్రతినిధి తెలిపారు

ఇద్దరు సి పి. ఎం. సభ్యులు, ఒక ద్రవిడ కళగం సభ్యుడుని కూడా విడుదల చేసినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

అహింస ధార్మాల నేరాల క్రింద అరెస్టు చేసిన మరో 8 మందిని కూడా విడుదల చే సినట్లు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

చావన్, సెసెస్క్యూ చర్చలు

బుఖారెస్టు, జనవరి 17

రెండు దేశాల సంబంధాలు పటిష్టం చేయడంపై భారత విదేశాంగమంత్రి శ్రీ చావన్, రుమేనియా అధ్యక్షుడు నికోలాయిసెసెస్క్యూ నేడిక్కడ రెండుగంటల పాటు చర్చించారు

ఇక్కడికి 140 కిలోమీటర్ల దూరానవున్న ప్రిడేర్ విశ్రాంతి కేంద్రంలో చర్చలు సాగాయి.

ప్రధాని శ్రీమతి గాంధీకి సెసెస్క్యూఅభినందన తెలిపాడు రుమేనియాలో పర్యటించవలసిందిగా ఆమెకు మరోసారి ఆహ్వానం అందించారు త్వరలో ఆమె ఇక్కడికి రాగలదని రుమేనియా ప్రజలు, ప్రభుత్వం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్నారు.

చావన్ పర్యటన రెండుదేశాల సంబంధాలలో మైలురాయిఅనీ, వివిధ రంగాల్లో దీనివల్ల సహకారం విస్తరించే అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

వారిద్దరూ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించినట్లు తెలుస్తోంది.

నిస్టులార్డ్ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ పర్యటన ప్రాధాన్యతనూ, రుమేనియా సోవియట్ సంబంధాలనూ సెసెస్క్యూ వివరించారని తెలుస్తోంది బెర్లిన్‌లో కమ్యూనిస్టువర్కర్స్ పార్టీల మహాసభ బుఖారెస్టులో వార్సానంధి సేనల సమావేశం గురించి కూడా వివరించారు.

పొరుగుదేశాలతో సాధారణ సంబంధాలకై భారత్ ఇటీవల తీసుకున్న చర్యలను చావన్ వివరించారు ఆయనవెంట భారత రాయబారి ఎస్ ఎల్ కౌల్ చర్చలలో పాల్గొన్నారు

ప్రిడెల్‌నుండి తిరిగివచ్చిన వెంటనే విదేశాంగమంత్రి బార్జిసూకాసెస్కూతో చావన్ చర్చించారు.

విజయవాడలో మందుల వర్తకుని అరెస్టు

హైదరాబాద్, జనవరి 17

40 వేల రూపాయల ఖరీదుచేసే కన్ శ్రీ మందులు కల్గివున్నందుకు విజయవాడలోని మెడికల్ కంపెనీకి చెందిన ఒక వ్యక్తిని అరెస్టుచేసినట్లు నిషాలాల విభాగం మెడికల్, హెల్త్ సర్వీసుల అదనపు డైరెక్టర్ శ్రీఎం. వి థామస్ తెలిపారు.

శ్రీ థామస్ నేడు సమాదార్ విలేకరికి తెలియజేస్తూ ఆ కంపెనీకి చెందిన మరో భాగస్తుడు వరాలో వున్నట్లు తెలిపారు జనవరి 14 వ తేదీన అరెస్టు జరిగిందన్నారు. జనవరి 24 వరకూ రిమాండ్‌లో వుంచటానికి వీలుగా విజయవాడ మున్సిఫ్ మెజిస్ట్రేటు ఉత్తర్వు జారీ చేశారు.

ఈనెల 29 న రాజమండ్రిలో రైతుల సదస్సు

న్యూఢిల్లీ జనవరి 17

గోదావరి డెల్టా ప్రాంత రైతుల సదస్సు జనవరి 29 వ తేదీన రాజమండ్రిలో జరుగుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సదస్సును ప్రారంభిస్తారు.

ఈ విషయాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ నేడిక్కడ పత్రికల వారికి తెలుపుతూ, గోదావరి అనకట్ట నిర్మాణం త్వరలో పూర్తిచేసే విషయాలపై నిన్న ముఖ్యమంత్రితో చర్చలు జరిపినట్లు తెలిపారు గత డిసెంబరులో ఏడిన గండి కారణంగాను, అనకట్ట పని ఆలస్యం కావడంవల్లనూ రైతులు ఎక్కువ అందోళన చెందుచున్నారని ముఖ్యమంత్రికి తెలిపామన్నారు.

నూతన అనకట్ట నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసేందుకు కాలపర్యంతం ఇదగుతుందని, ఇంజనీర్లతో సంప్రదించనున్నట్లు ముఖ్యమంత్రి హామీ యిచ్చారని శ్రీ సూర్యనారాయణ తెలిపారు.

29న జరుగబోయే సదస్సుకు ఆహ్వాన సంఘంఏర్పాటైతే జనవరి21న రాజమండ్రిలో కాసన సభ్యులు, రైతుల సమావేశం జరుగుతుందన్నారు.

సౌహార్దపూర్వక సమావేశం

బ్రెజ్నెవ్ పర్యటన, బెర్లిన్ సభ

ఇటీవల రుమేనియాలోసోవియట్ కమ్యూ

విజయవాడలో మినీ బస్సు వస్తున్నట్లు

న్యూఢిల్లీ, జనవరి 17

గుంటూరులో హైకమిషనర్‌గా నియమించబడిన శ్రీ ఎన్. డి హక్సర్ గౌరవార్థం విదేశాంగ కార్యదర్శి శ్రీ జె డి మెహతా నేటి సాయంకాలం విడోక్కులు సభ ఏర్పాటు చేశారు. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా నియమించబడిన శ్రీ అరవింద్ దిల్లీకు సభకు స్వాగతం పలికారు.

విడోక్కులు సభకు భారత, విదేశాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

గ్రామీణ ప్రాంతాలకు సౌరశక్తి కేంద్రాలు

మద్రాసు, జనవరి 17

గ్రామీణ వినియోగానికై 10 కిలోవాట్ల సౌరశక్తి కేంద్రాన్ని తాము ఏర్పాటుచేస్తున్నామని భారత హెవీ ఎలక్ట్రికల్స్ చైర్మన్ శ్రీ వి కృష్ణమూర్తి నేడిక్కడ చెప్పారు.

వచ్చే పదేళ్ళలో వాణిజ్యపరంగాకూడా విద్యుత్ అందని గ్రామాలకు "మినీ సోలార్ పవర్" యూనిట్లు ఉద్దేశించారు వచ్చిన జర్మనీ సహాయం ఐ ఐ టి (మద్రాసు) సహకారంతో ఈపథకం చేపట్టినట్లు ఇక్కడ ఒక వర్క్‌షాప్ ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

సైనిక ట్రక్కు, మినీబస్సు ఢీకొని నలుగురు మృతి

న్యూఢిల్లీ, జనవరి 17

నిన్న సాయంకాలం సుప్రీం కోర్టు సమీపంలో పైకి వికదలానికి చెందిన ట్రక్కు ఒక మినీబస్సు ఢీకొన్నపరిణామంగా నలుగురు మృతి చెందారు. 16మంది గాయపడ్డారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారు.

సైనిక ట్రక్కులో ఒక కుటుంబానికి చెందిన వారున్నారు వారువివాహానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

మృతులలో రెండు శవాలు మాత్రమే గుర్తు పట్టినట్లు పోలీసులు తెలిపారు ట్రక్కు 20 మందితో ఎర్రకోటవైపు వుండగా తిలక్‌రోడ్‌లో ఇండియా గేట్ వైపు ప్రయాణిస్తున్నట్లు ఇక్కడ ఒక వర్క్‌షాప్ ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

విజయవాడలో జి. డి. ఆర్. ప్రతినిధి వర్గానికి స్వాగతం

విజయవాడ జనవరి 17

హైదరాబాద్‌నుండి నేటి రాత్రి యిక్కడికి చేరిన జి డి ఆర్ సోషలిస్టు యూనిటీ పార్టీ ప్రతినిధి వర్గానికి కమ్యూనిస్టు నాయకులు స్వాగతం పలికారు

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు కార్యవర్గ సభ్యులు "కమ్యూనిజం" సంపాదకులు శ్రీ ఈడుగంటి నాగేశ్వరరావు, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ సి. రాఘవాచారి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు ఆ ప్రతినిధి వర్గంతో చర్చలు జరిపారు

ప్రతినిధివర్గం వెంట ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె. ప్రభాకరరెడ్డి హైదరాబాదు నుండి వచ్చారు.

హైదరాబాద్‌నుండి వస్తూ మార్గ మధ్యలో వారు ఏలూరుకూడు సందర్శించారు.

జెనీవా మహాసభ అవసరం

శ్రీ వాల్థీమ్ వివరణ

బెర్‌గ్రేడ్ జనవరి 17

మరో యుద్ధాన్ని నివారించేందుకు జెనీవా వర్చుమాయా శాంతి పదార్థాన్ని త్వరలో నిర్వహించడం ఎంతైనా అవసరమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్థీమ్ నేడు తెలిపారు.

ప్రధానితో శ్రీ అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 17

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా నేడు ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు

రాష్ట్ర వార్షిక ప్రణాళికపై ప్రణాళికా సంఘంతో చర్చలు జరిపే నిమిత్తం శ్రీ అబ్దుల్లా ఆయన క్యాబినెట్ మంత్రులు ఢిల్లీలో వున్నారు

శ్రీ అబ్దుల్లా రేపు ప్రారంభ మవుతున్న ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొంటారు

శ్రీ హక్సర్‌కు వీడ్కోలు సభ

న్యూఢిల్లీ జనవరి 17

గుంటూరులో హైకమిషనర్‌గా నియమించబడిన శ్రీ ఎన్. డి హక్సర్ గౌరవార్థం విదేశాంగ కార్యదర్శి శ్రీ జె డి మెహతా నేటి సాయంకాలం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా నియమించబడిన శ్రీ అరవింద్ దిల్లీకు సభకు స్వాగతం పలికారు.

వీడ్కోలు సభకు భారత, విదేశాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

యూనివర్శిటీలో రెండేళ్ల పాస్ కోర్సు

మూడేళ్ళ ఆనర్స్ కోర్సు

కేంద్ర విద్యామంత్రి సూచన

కోయంబత్తూర్ జనవరి 1

1978 నుండి కొత్తగా 10+2+ పద్ధతి ప్రకారం విద్యాభోధన వస్తుంది. కనుక మూడేళ్ళ డిగ్రీకోర్సును అందర్ గ్రాడ్యుయేట్ కాలేజీలు నిర్వహించడం కష్టం కావచ్చు. కనుక "తాత్కాలిక చర్యగా యూనివర్శిటీలలో ఒకేసారి రెండేళ్ళ పాస్‌కోర్సు, మూడేళ్ళ ఆనర్స్ కోర్సు ప్రవేశ పెట్టవచ్చు

కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడిక్కడ చేశారు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ 52 వ వార్షిక మహాసభలో ఆయన ప్రసంగాన్ని విద్యాశాఖ సహాయ కార్యదర్శి చదివారు.

ఆనర్స్ కోర్సు ప్రవేశ పెట్టడంలో అందుబాటులో గల ప్రాతిపదికలను జాగ్రత్తగా ఎంపిక చేయాలన్నారు

అడ్మిషన్ల విధానం క్రమబద్ధం చేయటం వలన అండర్ గ్రాడ్యుయేట్‌లో అత్యధికులు బి ఏ పాస్ పరీక్ష చేపట్టి కన్పటికీ ఆనర్స్ కోర్సు చదువుతూ ప్రతి జిల్లాలో ఆనర్స్ కోర్సు గల విద్యాసంస్థ కనీసం ఒక్కటయినా ఉండే విధంగా జిల్లాలలో లీడ్ కాలేజీలకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పథకం వుండాలి.

మొదటి కొద్ది సంవత్సరాలలో ప్రస్తుతమున్న టీచర్లు నుండి తగిన ప్రొఫెసర్లకై సన్ లభించక పోవచ్చు కనుకఆ లంలో సహకార పథకం ఏర్పాట్లను ప్రోత్సాహకరంగా చేయవచ్చు

పార్యాంశాలను సవరించి సెమిస్టర్ పద్ధతి ప్రవేశపెటి పరీక్షా సంస్కరణలు, ఇంటర్నల్ ఎసెస్‌మెంటు తెచ్చేందుకు ప్లస్ మూడు దశకు పథకం రూపొందించే చర్యలు యూనివర్శిటీ నిర్వాహకులకు అవకాశం అప్పిస్తుందన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు సౌరశక్తి కేంద్రాలు

మద్రాసు, జనవరి 17

గ్రామీణ వినియోగానికై 10 కిలోవాట్ల సౌరశక్తి కేంద్రాన్ని తాము ఏర్పాటుచేస్తున్నామని భారత హెవీ ఎలక్ట్రికల్స్ చైర్మన్ శ్రీ వి కృష్ణమూర్తి నేడిక్కడ చెప్పారు.

వచ్చే పదేళ్ళలో వాణిజ్యపరంగాకూడా విద్యుత్ అందని గ్రామాలకు "మినీ సోలార్ పవర్" యూనిట్లు ఉద్దేశించారు వచ్చిన జర్మనీ సహాయం ఐ ఐ టి (మద్రాసు) సహకారంతో ఈపథకం చేపట్టినట్లు ఇక్కడ ఒక వర్క్‌షాప్ ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

సెసెస్క్యూ వివరణ

రుమేనియా సోవియట్ కమ్యూ

విజయవాడలో మందుల వర్తకుని అరెస్టు

హైదరాబాద్, జనవరి 17

40 వేల రూపాయల ఖరీదుచేసే కన్ శ్రీ మందులు కల్గివున్నందుకు విజయవాడలోని మెడికల్ కంపెనీకి చెందిన ఒక వ్యక్తిని అరెస్టుచేసినట్లు నిషాలాల విభాగం మెడికల్, హెల్త్ సర్వీసుల అదనపు డైరెక్టర్ శ్రీఎం. వి థామస్ తెలిపారు.

శ్రీ థామస్ నేడు సమాదార్ విలేకరికి తెలియజేస్తూ ఆ కంపెనీకి చెందిన మరో భాగస్తుడు వరాలో వున్నట్లు తెలిపారు జనవరి 14 వ తేదీన అరెస్టు జరిగిందన్నారు. జనవరి 24 వరకూ రిమాండ్‌లో వుంచటానికి వీలుగా విజయవాడ మున్సిఫ్ మెజిస్ట్రేటు ఉత్తర్వు జారీ చేశారు.

35 ఏళ్ళనాటి ప్రస్తావన ఇప్పుడు అనవసరం

కమ్యూనిస్టు వ్యతిరేక దుమారంపై

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ అగ్రనాయకుని వ్యాఖ్య

కలకత్తా, జనవరి 17

34-35 సంవత్సరాలకు క్రితం జరిగిందేమిటో యిప్పుడు తనకు అనవసరమని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మీకాంతబోస్ ఇటీవల కమ్యూనిస్టు పార్టీపై జరుగుతున్న ప్రదారాన్ని ఖండిస్తూ అన్నారు

1942 లో కమ్యూనిస్టు పార్టీ పాత్ర గురించి ఒక విలేకరి ప్రశ్నించగా "ఆమాట కొస్తే మొఘల్ సామ్రాజ్యంలో ఏమిజరిగిందంటూ చర్చలు కూడా సాగించవచ్చు" నన్నారు.

తాను తన మాదిరిగా ఆలోచించే కొందరూ భారత దేశంలో ఈనాడు జరుగుతున్న దేమిటన్న విషయంపై శ్రద్ధ కనబరిస్తామన్నారు

తన వైఖరిని వివరిస్తూ ప్రజల వద్దకు వెళ్ళడం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు రాజకీయాలంటే అని ప్రజలకు పంపిందించివనని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

ఎన్నికల కాని పరిపాలన కమిటీలతో మునిసిపల్ సంస్థల నిర్వహణ ప్రజాతంత్ర విరుద్ధమన్నారు రాష్ట్రపంతటా మునిసిపల్ ఎన్నికలు జరపాలన్నారు.

బర్దాన్ మునిస

రాజధానిలో జి. డి. ఆర్. పార్టీ ప్రతినిధి వర్గం

మఖ్దుం భవన్‌లో కమ్యూనిస్టు నాయకులతో చర్చలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 17

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ సోషలిస్టు యూనిటీ పార్టీ ప్రతినిధివర్గం హెర్బర్ట్ బిగెనాన్ నాయకత్వాన గత మధ్యాహ్నం ఇక్కడికి వచ్చింది.

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల్లగిరిప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వై. విజయకుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీ కె. ప్రభాకరరెడ్డి, శ్రీ అమ్‌కోట రామ్‌లు వారికి స్వాగతం పలికారు.

బీహార్ పర్యటన అనంతరం ఆంధ్ర ప్రదేశ్‌లో నాలుగు రోజులు పర్యటనకై ఈ ప్రతినిధివర్గం వచ్చింది

ప్రతినిధివర్గంలో సోషలిస్టు యూనిటీ పార్టీ కేంద్రకమిటీసభ్యుడు జెర్హా, ప్రాంతీయ కమిటీ ప్రథమ కార్యదర్శి పార్లమెంట్ (పీపుల్స్ ఛాంబర్) సభ్యురాలైన హెర్బర్టు బిగెనాన్, కాట్‌బస్ ప్రాంతంలో హోయర్స్‌వెర్డా జిల్లా కమిటీ ప్రథమ కార్యదర్శి ఎ.ఎల్.ఎఫ్ స్టీన్‌గ్రేబర్, పార్టీ కేంద్ర కమిటీ అంతర్జాతీయ సంబంధాలలో విభాగపు అధినేత డాక్టర్ సీగ్‌ఫ్రీ బిన్నర్, డాక్టర్ బెంట్ బిరర్‌మన్, శ్రీమతి రస్‌గెబెక్ ఉన్నారు.

మఖ్దుంభవన్‌లో సమావేశం

అనంతరం మఖ్దుం భవన్‌లో సమావేశం జరిగింది ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యు. ఎల్. గిరిప్రసాద్, వై. వి. కృష్ణారావు, వై. విజయకుమార్, ఎం. వి. యస్ కవర్తి, వి. శ్రీకృష్ణ, అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ యల్లమందా రెడ్డి తర్వాత్లో పాల్గొన్నారు.

కార్యదర్శివర్గం తరపున శ్రీ గిరిప్రసాద్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను సంక్షిప్తంగా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో 40 సంవత్సరాల పుట్టిన పార్టీ ఏటేటా క్రమంగా పెరిగి 1964 లో చీలిం దన్నాడు. నాటినుండీ పార్టీ ఎన్నో పరీక్షలు, కష్టాలు నెదుర్కొంది. దేశభక్తి యుత ప్రజాతంత్రక శక్తులను సమీకరించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి విరోధక స్వార్థపర వర్గాలకు వ్యతిరేకంగా అచ్చితమైన పోరాటం సాగిస్తోంది.

బీహార్ ఫ్యూడల్ పాలనను కూలదోసేందుకు పార్టీ మహోజ్వల తెలంగాణా పోరాటం నడిపింది ఒక సమైక్యరాష్ట్రంలో కలిసి ఉండాలన్న తెలుగు ప్రజల చిరకాల వాంఛలన్ని పార్టీ స్థాపించింది.

రెండు వేర్పాటువాద ఉద్యమాలను పార్టీ తిప్పికొట్టింది. 1969 నుండీ అభివృద్ధి విరోధకులకు వ్యతిరేకంగా అచ్చితంగా పోరాడుతోంది.

గ్రామిక ప్రజల నెదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ పోరాడుతోంది. ఈ క్రమంలో 2 లక్షల 50 వేల సభ్యత్వం గల ఎ. పి. టి యు సి వంటి, అటియమైన ప్రజా సంఘాలను నిర్మించగలిగింది.

వ్యవసాయ కార్మిక సంఘంలో 4 లక్షల మంది, రైతు సంఘంలో 2 లక్షలమంది, యువజన సమాఖ్యలో 4 లక్షలమంది, విద్యార్థి ఫెడరేషన్‌లో 60వేల మంది, మహిళా సమాఖ్యలో 80 వేల మంది సభ్యులున్నారు.

ప్రజా విశ్వాసం చూరగొన్న పార్టీ 1964 నుండి బలం పుంజుకుంది. గత రెండేళ్ళలో గణనీయంగా పెరిగింది. సభ్యుల సంఖ్య 1974లో 57,629 ఉండగా, అది 1975లో 77,712కూ, 1976లో 1,02,047 కూ పెరిగింది.

అలాగే పార్టీ ప్రాథమిక శాఖల సంఖ్య 1974 లో 4940 ఉండగా 1975 లో 3 547కూ 1976లో 4 606కూ పెరిగింది.

మార్క్సిస్టు పార్టీ నాయకత్వం అవకాశవాద విధానంపై ప్రభలబడ్డాయి కావడంతో మార్క్సిస్టుపార్టీ నుండి పెద్ద భాగాలు విడివడి పార్టీలో చేరాయి. అలాగే విప్లవ వామపక్ష వాద మురాలకు చెందిన కార్యకర్తలలో పెద్ద భాగం ముఖ్యంగా గిరిజనుల గ్రామికులు దుస్సాహసిక ఎంతో నిస్వార్థిమోజన కరమని గుర్తించి తిరిగి కమ్యూనిస్టుపార్టీలో చేరారు.

20 లక్షల మంది కమ్యూనిస్టుల శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ పార్టీకి ప్రజలకూ జి డి ఆర్ లోని 20 లక్షల మందికమ్యూనిస్టులు, ప్రజల శుభాకాంక్షలను ప్రతినిధి వర్గ నాయకుడు హెర్బర్ట్ బిగెనాన్ అందజేశారు అలి సుందరమైన ఈ రాష్ట్రంలో నాలుగురోజులపాటు పర్యటి డడాని కెంతో సంతోషిస్తున్నానన్నారు. రెండు దేశాల మధ్య ప్రజల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల పట్ల హర్షం వెలిబుచ్చారు

ప్రపంచంలో జి డి ఆర్ కు గుర్తింపు పొందడంలో పెద్దపాత్ర వహించిన భారత కమ్యూనిస్టుపార్టీ, భారత ప్రభుత్వం, ప్రజలు కృతజ్ఞత తెలిపారు

జి డి ఆర్ లో పరిస్థితిని ప్రస్తావిస్తూ సోషలిస్టు నిర్మాణాన్ని తాము పరిపూర్తి చేయాలనీ ఇపుడుమార్క్సిజం లెనినిజం పతాక క్రింద కమ్యూనిజానికి పునాదులు వేస్తున్నామనీ చెప్పాడు

తమ దేశంలో కార్మికవర్గం ఇతర శ్రామిక ప్రజల ప్రయోజనాల పోషకమనూ అత్యంత పర్యవసానమైనవన్నారు మొత్తం పర్యాల జీవన పరిస్థితులను నిరంతరం మెరుగు చేయడమే జి డి ఆర్ సోషలిస్టు ఉత్పత్తి మౌలిక లక్ష్యం ఫ్యాక్టరీలకు యజమానులైన పారిశ్రామిక కార్మికులు తమ కోసం, మొత్తం సమాజంకోసం ఉత్పత్తి చేస్తారు. అలాగే రైతులు తమ సంక్షేమానికీ మొత్తం సమాజ సంక్షేమానికీ ఉత్పత్తి చేస్తారు.

జి డి ఆర్ ప్రజల సామూహిక సంక్షేమానికి 110 మిలియన్ మార్కులు యిటీవల పోషలిస్టు యూనిటీ పార్టీ 9 వ మహాసభ ఆమోదించిన 1975-80సంవత్సర ప్రణాళిక శేషాయింది. ఈ ప్రణాళిక నిర్ణయించిన లక్ష్యా లన్నిటిని సాధించగల మని ప్రజలందరి ఉత్పత్తి కార్యకలాపాల మార్గదర్శి అయిన సోషలిస్టు యూనిటీ పార్టీ విశ్వసిస్తోంది.

జి.డి ఆర్-విదేశాంగ విధానం మా దేశ అవసరాలను బట్టి వుంటుంది. శాంతి మాకు కీలకావసరం అందుకే సుస్థిర శాంతికోసం ఉద్రిక్తతల సడలింపును తిరుగులేనిదిగా చేయడానికి జి డి. ఆర్. నిరంతరం పోరాడుతుందన్నాడు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతికోసం కృషి చేస్తున్న సోషియట్ పాత్రను ఆయన ప్రశంసించాడు

సోవియట్ నాయకత్వాన వున్న సోషలిస్టు ప్రపంచం సమైక్యంగా వుంది రాజకీయంగా, ఆర్థికంగా, సైనిక రంగంలోనూ ఏటేటా పటిష్ఠమవుతోంది శాంతి, స్వేచ్ఛా, ప్రజాస్వామ్యాలకు పెట్టనికోటగా రూపొందుతోంది. అంతర్జాతీయ రంగంలో భారతతో పాటు తృతీయ ప్రపంచంలోని వర్ధమాన దేశాల పాత్రను ఆయన ప్రశంసించాడు

సామాజిక ప్రగతికై భారత ప్రజల ప్రస్థానం వారికిజయంకలగాలని ముగింపులో ఆయన కాంక్షించాడు.

భారత్, బంగ్లా సరిహద్దు దళాల అధికార్ల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 17

రెండు దేశాలకు సంబంధించినకష్టమైన సైన్య చర్చలు జరిపే నిమిత్తం భారత్, బంగ్లా దేశాల సరిహద్దు దళాల అధికార్లు జనవరి 27, 28 తేదీలలో ఢాకాలో సమావేశమై చర్చలు జరుపుతారని నేడిక్కడ అధికారాయతంగా ప్రకటించారు.

సరిహద్దు దళాల డైరెక్టర్ జనరల్ శ్రీ పాషినికుమార్ భారత్ ప్రతినిధివర్గానికి, మేజర్ జనరల్ దస్తగిర్ బంగ్లా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

నూతన ప్రభుత్వాన్ని పటిష్ఠం చేసుకునే సంవత్సరంగా 1977

హేలానా, జనవరి 17

మొదటి సార్వత్రిక ఎన్నికల అనంతరం ఇటీవలనే ఏర్పడిన నూతన తరహా ప్రభుత్వాన్ని పటిష్ఠవంతం చేసుకునే సంవత్సరంగా 1977ను క్యూబా ప్రజలు పాటిస్తారు

దేశంలో సాధించదలచిన ప్రధానలక్ష్యం పేరును ప్రతి సంవత్సరానికి క్యూబా పెట్టుకోవటం 1959 విప్లవం నుండీ సాంప్రదాయంగా వస్తున్నది.

స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పరీక్షకు పెటి నూతన సంవత్సరానికి యిచ్చే ప్రాధాన్యతను 1977 వ సంవత్సరానికి పెట్టిన పేరు ప్రతిబింబిస్తుంది.

గతంలో ఆర్థిక రంగంలో లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ సంక్రమణ సంవత్సరము. (1960) ప్రణాళిక సంవత్సరం (1964), సమీకరణ సంవత్సరం (1968), ఆర్థిక సంవత్సరం (1964) వ్యవసాయసంవత్సరం (1969), నిర్ణయాత్మక ప్రయత్నాల సంవత్సరం (1969), 100 లక్షల సంవత్సరం (1970), ఉత్పాదకత సంవత్సరం, పోషలిస్టు ఎమ్యులేషన్ సంవత్సరం, (1972) లను క్యూబా పాటించింది

1981 లో విద్యకు ప్రాధాన్యతయిస్తాడు. అందుకే ఆ సంవత్సరానికి విద్యా సంవత్సరమని పేరు పెట్టారు.

అంతర్జాతీయ దృక్పథం పెంపొందించే సంవత్సరాలుగా 1976, 1967, 1968 లను వీరోచిత వియత్నాం సంవత్సరం, సంమీభావ సంవత్సరం, వీరోచిత గెరిల్లా సంవత్సరం అని పేర్లను పెట్టటం జరిగింది.

కుద్రేముఖ్‌లో కాన్‌సెన్‌ట్రేటర్ కర్మాగారం

బెంగుళూరు, జనవరి 17

చిక్‌మగలూరు జిల్లాలో రు 660 కోట్ల కుద్రేముఖ్ ముడిఇనుము ప్రాజెక్టులో కాన్‌సెన్‌ట్రేటర్ కర్మాగారం ఏర్పాటుకు 60 శాతం తత్వరం వనులు పూర్తి అయ్యాయి.

ఈ కర్మాగారానికి శంకుస్థాపన చేసే నిమిత్తం త్వరలోనే డ్రిల్లింగ్ ప్రారంభించబడుతుందని అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లు సమాచార్ విలేకరికి తెలిపారు.

1980 నిర్ణీత కాలానికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఇంజనీర్లు, కార్మికులు నిర్విరామంగా కృషిచేస్తున్నారు

త్వరితగతిన పని జరుగుతుండటం పట్ల తనకు సంతోషంగా వుందని గత శుక్రవారం ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్ యాదవ్ పేర్కొన్నారు

విశాఖ పోర్టర్ హార్బర్‌కు తిరిగి జపాన్ నౌకలు

న్యూఢిల్లీ, జనవరి 18

విశాఖపట్నం పోర్టర్‌హార్బర్‌లో ముడి ఇనుము లోడ్ చేసే నౌకల రాకపోకల పునరుద్ధరణకు జపాన్ ఉక్కు మిలులు అంగీకరించాయని అధికారవర్గాలు తెలిపాయి

వర్షాల అనంతరం వరస్వరం అమోదయోగ్యమైన రేట్లను గతంనుండి అమలు చేసేందుకు వారు అంగీకరించారు

దీనికై న్యూఢిల్లీ కి ప్రతినిధివర్గాన్ని పంపగలమన్నారు. ఈ చర్చలు వ్యవహారం పమగ్రంగా పరిష్కారమయ్యేలోగా నౌకలకు పాత రేట్లు చేయబడతాయి

యూరోపియన్ దేశాలనుండి రు. 1కోటి కార్పెట్లు, చేతి వస్తువుల ఎగుమతి

ఉత్తర ప్రదేశ్ ఎగుమతి కార్పొరేషన్‌కు ఆర్డర్లు

లక్నో, జనవరి 17

యూరోపియన్ దేశాలకు రు. 1 కోటి విలువగల కార్పెట్ల చేతివస్తువుల ఎగుమతికి ఉత్తర ప్రదేశ్ ఎగుమతుల కార్పొరేషన్ ఆర్డర్లు సంపాదించింది

ఇటీవల అనేక యూరోపియన్ దేశాలలో పర్యటించి వచ్చిన ఉత్తర ప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీమతి మోహినీ కిద్వాయ్ సమాచార్ విలేకరితోమాట్లాడుతూ గతకొద్దిసంవత్సరాలుగా భారత్‌నుండి కార్పెట్లు ఎగుమతి గణనీయంగా పెరిగిందనీ వీటిని క్రమబద్ధం చేయాల్సిన అవసరముందనీ చెప్పారు.

వారణాశి జిల్లాలో భదోహీలో ఒకయంత్రీకృత కార్పెట్ వాషింగ్ కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనను ఎగుమతుల కార్పొరేషన్ పరిశీలిస్తోందని ఆమె చెప్పారు.

పొగాకుపై లెవీ వసూలుకు చర్యలు

తిరుచునాపల్లి, జనవరి 17

పెద్ద మొత్తాలలో ఎగవేతలను అరికట్టడానికి పొగాకుపై ఎక్సైజ్ లెవీకి సంబంధించి నిబంధనలను కేంద్ర ప్రభుత్వం క్లిష్టతరం చేసిందని మధురై కష్టమ్స్ ఎక్సైజ్ కలెక్టర్ శ్రీ యం. యస్. సుబ్రహ్మణ్యం చెప్పారు.

సవరించబడిన నిబంధనలు వచ్చేవిక్రేతల నుండి అమలు చేయబడతాయని ఆయన చెప్పారు. వేర్‌హౌసింగ్‌కు పొగాకు బదిలీపై అంక్షలు, పొగాకు ఎగుమతిచ్చిన కొన్ని రాయితీల రద్దు ఈ సవరించిన నిబంధనలో వున్నాయి.

రెవెన్యూ మాయంకావడాన్ని తనిఖీ చేయడానికి తమశాఖ ప్రత్యక్ష అజమాయిషీకి నూతన నిబంధనలు అవకాశం కల్పిస్తాయని ఆయన చెప్పారు.

సంజయ్‌గాంధీ కార్యక్రమం

తిరువనేశ్వర్, జనవరి 17

ఒరిస్సాలో సంజయ్‌గాంధీ ఈనెల 29, 30 తేదీలలో పర్యటిస్తారని ఆయనకు ఘన స్వాగత మిచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయనిఉత్కళ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామచంద్రరావ్ తెలియజేశారు.

నెల్లూరుజిల్లాలో నేర నిరోధక ఉద్యమం

నెల్లూరు, జనవరి 18

నెల్లూరుజిల్లాలో ఈ నెల 12 నుండి 26 వరకు ఎక్కడో ఒకచోట నేర నిరోధక ఉద్యమం నిర్వహించబడుతుందని పోలీస్ సూపరింటెండెంటు త్రికాలేశ్వరులకు తెలియచేశారు.

రోడ్లభద్రత ఉద్యమం 27 నుండి 5 రోజులపాటు చేబట్టడం జరుగుతుందని నోటీసు నిరోధించడంలోను, కనిపెట్టడంలోను ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

గత 40 రోజులో నెల్లూరు పట్టణంలో రు 23 వేలు విలువచేసే 31 ఇళ్ళలో జరిగిన దొంగతనాలను, 24 సైకిళ్ళ దొంగతనాలను పోలీసులు పట్టుకోవడం జరిగిందనీ, నేరస్తులకు శిక్షలు విధించబడ్డాయనీ తెలిపారు.

ఇటీవల కాళహస్తీలో జరిగిన రు 12 వేలు విలువచేసే ఆభరణాల దొంగతనాన్ని పోలీసులు పట్టుకోగలిగారని ఆయన తెలిపారు.

ఈ కేసు విషయంలో హెడ్ కానిస్టేబిల్ శ్రీ భాషా, కానిస్టేబిల్ శ్రీ ఆదిశేషులకు బహుమతి ఇవ్వబడుతుందని తెలిపారు.

కాళహస్తి తాలూకాలో వరద బాధితులకు సహాయం

కాళహస్తి, డిసెంబరు 17

కాళహస్తి తొట్టంబేడు పంచాయతీ సమితులలోని తుపాను బాధితులకు ఉచితంగా ఎంపికే చేయడానికిగాను కాళహస్తి జాస్తీ లోని ప్రముఖ మహమ్మదుతాలూ 700 పంచెలను, 700 చీరెలను ఆ యా సమితుల బి డి వోలకు అందజేశారు.

జిల్లా కలెక్టరు వరద బాధిత సహాయ నిధినుండి సహాయం చేయబడిన మొత్తములో ఇప్పటికే మూతమేనని, మిగతా సగాన్ని త్వరలో ఎంచుతామని కాళహస్తి బి డి వో. శ్రీ యస్ వెంకటరెడ్డి తెలియజేశారు.

పంచాంతి వందుగ సందర్భంగా ఈ వస్త్రాలను ఉచితంగా పంచిపెట్టారు.

కావలిలో ఎ ఐ. ఆర్. సాంస్కృతిక కార్యక్రమం

కావలి, జనవరి 17

ఇరవై అంశాల కార్యక్రమం ధనికులకి, పేదవానికి మధ్య అంతరాన్ని తుడిచి బలహీనవర్గాలకు న్యాయం చేస్తుందని ఇక్కడి విశ్వోదయ అడిటోరియంలో ఈనెల 9 న ఆలిండియా రేడియో, విజయవాడ కేంద్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు అన్నారు

రెక్టార్ డి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఎం శివప్రకాష్ స్వాగతం చెప్పారు శ్రీయుతులు శ్రీ నివాసన్ సత్యం కంటా మంచి మాట్లాడారు శ్రీ ఎల్. వి. ఆనంద్ అతిథులను పరిచయం చేశారు

అనంతరం శ్రీ యస్ వి భుజంగరాయశర్మ అధ్యక్షతన కవుల, కథా రచయితల గోష్ఠి నిర్వహించబడింది. శ్రీ యు తు లు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి సి హెచ్. జమదగ్ని ధారారామనాథశాస్త్రి, మల్లవరపు జాన్, పోలూరి వెంకట సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. శ్రీ డి ఎలమతి అధ్వర్యంలో సంగీత కార్యక్రమం ఏర్పాటు చేయబడింది

తుపాను బాధితులకు సహాయం

బ్యాంకర్ల బృందానికి తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 17

తూర్పుగోదావరిజిల్లాలోతుపానుకు గురైన ప్రాంతాలలో పరిస్థితిని పరిశీలించి చేయదగు సహాయాన్ని నిర్ణయించేందుకు ఏర్పాటు చేయబడిన బ్యాంకర్ల బృందం ఈ నెల 11 వ తేదీన యిక్కడకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది.

ఈ బృందంలో వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థకు చెందిన శ్రీ వి. ఎస్. నేర్లి, ఆంధ్రా బ్యాంకు చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటేశం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (వ్యవసాయం) డెవలప్‌మెంటు మేనేజర్ శ్రీ పి. ఎస్. ప్రసాదరావు వున్నారు

సమావేశంలో జిల్లాకలెక్టర్ శ్రీ యు.వి. రామచంద్రరావు మాట్లాడుతూ, జిల్లాలో తుపానువల్ల జరిగిన నష్టాన్ని ప్రత్యేకించి వ్యవసాయ దారులకు, చేనేత, మత్స్య పారిశ్రామికులకు జరిగిన నష్టాన్ని వివరించి సహాయం చేయాలని కోరారు.

గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రుణాలను దీర్ఘకాల రుణాలుగా మార్చుటకు బ్యాంకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం ఇవ్వాలని, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు ఇచ్చినరీతిగా 80 శాతం నగదు రూపంలో వెనుకబడిన తరగతుల సంస్థకు ఇవ్వాలని, మిగతా 20 శాతం జిల్లాకలెక్టర్ కేటాయిస్తారని సూచన చేశారు వర్షమే దెల్లాలో భూగర్భజలవిధులను వినియోగించుకోవటానికి వీలుగా ఫిల్టరిపాయింట్సు, అయిల్ ఇంజన్లు, గొట్టపు బావులు తవ్వడానికి రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అయన సూచించారు

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా డెవలప్‌మెంటు మేనేజర్ శ్రీ పి ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ బ్యాంకు హెడ్ ఆఫీసు కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుందనీ ఆ సూత్రాలు చరిదిలో స్థానిక పరిస్థితులను బట్టి రుణాల వసూలు వాయిదా వేయడంగానీ లేక దీర్ఘకాలిక రుణాలుగా మార్పు చేయడం గాని బ్యాంకులాలు నిర్ణయించుకోవాల్సి వుందని అన్నారు.

అయిల్ ఇంజన్లు, పిల్టర్ పాయింట్సుకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదని, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ లాంటివి ఆ అవసరమైన వాటిని కొనుగోలు చేసి రైతులకు ఇవ్వాల్సి వుంటుందని ఆంధ్రా బ్యాంకు చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ శ్రీ వి. వెంకటేశన్ తెలియచేశారు

1977 జరీఫ్‌కు సంబంధించి సమగ్ర పథకాన్ని వ్యవసాయరుణ రూపొందించాల్సి వుందని వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థకు చెందిన శ్రీ వి. ఎస్. నేర్లి అన్నారు

చేనేత పరిశ్రమ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసన్ మాట్లాడుతూ 1500మగ్గాలు, 15 వేల మగ్గాలపై వున్న నూలు పూర్తిగా దెబ్బతిన్నదనీ చేనేత పారిశ్రామికులకు రు 48 లక్షల సహాయం కొరకు విజ్ఞప్తి చేశారు

జిల్లా కలెక్టర్ శ్రీ యు వి రామచంద్రరావు వందన సమర్పణ చేశారు (వి వి.)

వృద్ధురాలి మృతి

నిరిపూరి, జనవరి 18

పెద్దదాగు సమీపాన 16 వ తేదీ మధ్యాహ్నం మోటారు సైకిల్ ఢీకొనడం చేత వైకుంఠం గ్రామానికి చెందిన శ్రీమతి అన్నమ్మ అనే వృద్ధురాలు మృతిచెందింది.

బుధవారం 19-1-1977 విశాలాంధ్ర 5

ప్రజాస్వామ్య పరిరక్షణ దినంగా జనవరి 26

ప్రదేశ్ యువజన విద్యార్థి సమాఖ్యల పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 18

జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రజాస్వామ్య పరిరక్షణ దినాన్ని పాటించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌లు పిలుపిచ్చాయి

42 వ రాజ్యాంగ సవరణ బిల్లును బలపరుస్తూ దేశ స్వాతంత్ర్య రక్షణకోసం రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా సభలు సమావేశాలు క్రీడలు, సాంస్కృతి కోత్సవాలను జరపడంద్వారా యువతరంలో దేశభక్తిని పెంపొందించేందుకు, దేశ రక్షణకై దృఢమైనపరిస్థితిని కల్గించేందుకు కృషిచేయాలని నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు వి స్టాలిన్‌బాబు, ఎన్ రామకృష్ణారెడ్డి పి శ్రీనివాసులు నాయుడు, వి. రామనరసింహారావులు విజ్ఞప్తి చేశారు.

ఎంతోమంది త్యాగధనుల రక్తతర్పణతో సాధించిన మన స్వాతంత్ర్యాన్ని భగ్నం చేయడానికి ఫాసిస్టుశక్తులు జరిపిన కుట్రలను తిప్పికొట్టడానికి దేశభక్తియుత ప్రజాతంత్ర శక్తు లన్నీ ఐక్యంగా ముందుకొచ్చాయి. ఇటీవల జరిగిన ఫాసిస్టు వ్యతిరేక మహాసభల్లో యిది వెల్లడయింది. ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అభివృద్ధి విరోధకులు చేస్తున్న ప్రయత్నాలను ఓడించేందుకు ప్రజాస్వామ్యశక్తులన్నీ ఐక్యంకావాలి,

రాజ్యాంగ సవరణబిల్లును బలపరుస్తూ రాజ్యాంగ ఉపక్రమణికలో పేర్కొనబడిన లక్ష్యాలను చేర్చేందుకు హర్షం ప్రకటిస్తూ దేశ ప్రాముఖ్యతను విద్యార్థుల్లో యువకుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.

మన దేశంలో సోషలిజం గమ్యాన్ని చేరేందుకు జరిగే పోరాటాల్లో యువతరం ముందుండి నిలిచి నిర్మాణాత్మకమయిన కార్యక్రమాన్ని చేపట్టేందుకు సంసిద్ధుల్ని చేయాలని పిలుపిచ్చింది.

ఈ సందర్భంగా జనవరి 26 వ రిపబ్లిక్ దినోత్సవాలను "ప్రజాస్వామ్య స్వాతంత్ర్య పరిరక్షణ దినం"గా పాటించాలని యువజన విద్యార్థి సమాఖ్యల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రతిచోట జరిగే సభాకాలు ఆమోదించాలని కోరారు.

వేటపాలెం లలితకళాసమితి "నవజీవన సత్యం" నాటికను ప్రదర్శించింది,

రోటరీ గవర్నర్ సందర్శన

రోటరీ గవర్నర్ జె ఎ. లోబో యీనెల 9స్థానిక రోటరీక్లబ్‌కు అధికారపర్యటనపై వచ్చిన సందర్భంగా 7 వ వార్డులో వయోజన విద్యాకేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు క్లబ్ అధ్యక్షులు డానిఎల్ యన్. రెడ్డి అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ జి. వింకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

అంతకుముందు ఇందిరానగర్ కాలనీలో శ్రీ లోబో పేద పిల్లలకు స్వీట్లు, పలకలు పంచిపెట్టారు

అనంతరం రోటరీ క్లబ్ సమావేశంలో ఎ. ఎం. కాలేజి అధ్యక్షులతో ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. డా సి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

జీవితభీమా కార్పొరేషన్ కృషి

[3 వ పేజీ తరువాయి]

యంలోఅత్యంతక్రియాశక్తులను ప్రదర్శిస్తోంది నిధానికి ఆ రంగాలకు సహాయం చేస్తున్న సంస్థ ఈ నాటికీ కార్పొరేషన్ ఒక్కటే.

విద్యుదీకరణ

గతంలో రాష్ట్ర విద్యుత్‌బోర్డులు విరుదల చేసే బాండ్లను కార్పొరేషన్ కొంటూ వుండేది. కాని, మొట్ట మొదటి సారిగా 1974-75 సంవత్సరంలో ఒరిస్సా రాష్ట్ర విద్యుత్ బోర్డుకు కార్పొరేషన్ [అట్టి బాండ్లతో సంబంధం లేకుండా] రు. 5 కోట్ల "లోన్" మిచ్చి చరిత్ర సృష్టించింది. ఆ రకంగా ప్రారంభమయిన ఆ నూతన పథకానికి విద్యుత్‌బోర్డులలో, తన నిధుల మదుపు హెచ్చు చేయడంతో, కార్పొరేషన్ మరింత అభివృద్ధి పథానికిసహాయ పడటంలో ప్రముఖ పాత్ర వహించింది 31 మార్చి 1976 నాటికి, కార్పొరేషన్ వివిధ విద్యుత్ బోర్డులకు రు. 557 కోట్లు మదుపు పెట్టింది. ఒకటి 1975-76 లోనే పై వడ్డుకింద, కార్పొషనుకు 99 కోట్లుసంపాదీ చేసింది ఆ రకంగా, కార్పొరేషన్ పబ్లికుసేవల విద్యుదీకరణ పథకపు విజయానికి సహాయపడ్డ ఏకైక పబ్లిక్ రంగ బృహత్తర సంస్థ అయింది. ఆరూపేణా గ్రామీణ గృహానికి "రక్షణ కాంతి" అందచేయడంతో పాటు, కార్పొరేషన్ నూతన జీవిత బీమా పథకానికి అవసరమైన"శక్తి ప్రదాయిని" కూడా అయింది.

గృహ నిర్మాణ రంగం

అంతే గొప్ప యత్నాన్ని కార్పొరేషన్ దేశపు గృహనిర్మాణరంగాన కూడా చేసింది. కార్పొరేషన్ వారు గృహనిర్మాణాభివృద్ధి ఆశయంతో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాడు. వీటిలో ముఖ్యమైనవి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ గృహనిర్మాణ సంస్థలు బృహత్ సహకార గృహనిర్మాణ సంఘాలూ తలపెట్టిన గృహనిర్మాణ పథకాలకు ధన సహాయం చేయడం జాతీయ కరణకుముందు బీమాకంపెనీల దృష్టిలో గృహనిర్మాణ పథకాలకు ధనసహాయం కనీసం తక్కువపెట్టరాని వాంఛనీయ విషయం కాని, 1969 లో రమారమి రు 4 10 కోట్లు కొన్నిరాష్ట్ర ప్రభుత్వాలకు బొంబాయిలోని ఒకానొక బృహత్ సహకార గృహ నిర్మాణ సంఘంకు రు 1 20 కోట్లు బుణంగా ఇవ్వడంతో కార్పొరేషన్ గృహ నిర్మాణ ఎదన తొలి అడుగు మోపింది. అప్పటి నుండీ ప్రతి సంవత్సరం ఆ మార్గానకొత్త రికార్డులు సృష్టిస్తోంది. కార్పొరేషను 31 మార్చి 1976 నాటికి దేశంలోని గృహ నిర్మాణ పథకాలకు రూ 617 కోట్లు కార్పొరేషన్ మదుపుపెట్టి దిశదశని ఇళ్ళకొరతి తగ్గింపు కార్యక్రమం తరాదాత్మక విజయవంతంగా నిర్వహించింది ఈ మొత్తంలో, రు 241 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలకు, రు. 243 కోట్లు బృహత్ సహకార గృహ నిర్మాణ సంఘాలకూ, రు 30 కోటు గృహ మరియు పట్టణాభివృద్ధి సంస్థలకూ మదుపుగా యివ్వటం జరిగింది ఒక్క 1975-76 సంవత్సరము లోనే కార్పొరేషన్ రు 74 కోట్లు యివ్వడం కింద ఖర్చుచేసింది భౌతిక రూపంగా యీ ఆర్థిక పరిశీలనం దర్శనీయం చేయడం కష్టమే కాని మార్చి 1976 నాటికి రాష్ట్ర ప్రభుత్వాలు 4,80 000 లు గృహపథకాలను మంజూరు చేయడం, అందులో 3 79 000 గృహాలు అప్పుడే పూర్తిఅవడం చూస్తే కొంతలో కొంత ఎంత ఎంతమేలు జరిగిందో మనకు అర్థమవుతుంది. అలాగే, ఆర్థిక సహాయం పొందిన వివిధ సంఘాలచిన వర్తమానం ప్రకారం ఆ యా సంఘాలు అనుమతించిన 3,21,000 గృహ పథకాలలో 1,68,100 ఇళ్లు అన్నదే పూర్తి అయాయి ఇలా ఆర్థిక సహాయం అందజేయడమే గాక, జీవిత బీమా సంస్థ తనకు తానుగా "టౌన్‌షిప్స్" ని నిర్మాణం కూడా చేపట్టింది. బొంబాయిలోని బోరివిల్లీలో1500కు మించిన "ఫ్లాట్లు" కలిగ

ఫ్యూడల్ బానిసత్వంనుండి విముక్తి పొందిన తజిక్ మహిళ

'ఆడదై పుట్టకంటే ఆడవిలో మానై పుట్టడం మేలంది' ఇది ఒకనాటి 'ఫ్యూడల్ వ్యవస్థలో అంధదేశంలో పుట్టిన సామెత. 'జాతురికంటే గుండ్రాయి పుట్టినా బాగుండు గోడకట్టడానికన్నా పనికొచ్చేది' ఇది 1917 కన్నవానికిముందు. ఫ్యూడల్ బానిసత్వంతో మగ్గిన తజిక్‌స్థాన్ సామెత.

ఈ సామెతలనుబట్టిచూస్తే ఆనాడు సమాజంలో ఆడపిల్ల బ్రతుకు ఎంత దుర్భరంగా వుండేదో విశదమౌతుంది. ఆ రోజుల్లో జిటుంబంలో మగపిల్లవాడు పుడితే ఆనందం అంతా ఇంతగాదు. కారణం ఎవిపాటలకు అక్కర కాచ్చే మరో మనిషిగా మగవాణ్ణి భావించడం ఆడపిల్లపుడితే ఏడుపు చెప్పనవసరంలేదు. కారణం ఇంట్లో కూర్చోబెట్టి మేపడం 12-13 ఏండ్ల వయసు వచ్చేసరికి కన్యాబల్యం పుచ్చుకొని ఏ అయ్యకో కట్టబెట్టాలి ఈ కన్యాశుల్కాన్నే తజిక్‌స్థాన్‌లో "కాలిమ్" అని అంటారు. నాటి వాంలోని చటాలను అనుసరించి ఆడపిల్లను కొనుక్కుని కట్టుకున్నవాడు భార్యను తట్టినా, కొట్టినా, చివరకు చంపి నూతిలో పారేసినా అడిగే హక్కు ఎవరికీ వుండేదు నాధుడు గదా మరి?

బురఖా బానిసత్వం

ఈ సంప్రదాయం చట్టాలనూ అనుసరించే స్త్రీ బురఖా వేసుకోవాలి తజిక్‌స్థాన్‌లో ముస్లింలు ఎక్కువ ఇక ముస్లిం మహిళల్లో బురఖా బానిసత్వం గురించి వేరే చెప్పనవసరంలేదు. ఈ బురఖాలను 'యాష్మక్' 'చద్వాన్' అంటారు 'చద్వాన్' బుర్ఖాను గుర్రపు వెంట్రుకలతో తయారు చేస్తారు. ఈ బురఖాల్లో స్త్రీలు గాలీ వెలుతురు సోకకుండా ఎడక గిడుల్లోనూ, వంటగదుల్లోనూ సంప్రదాయక శృంఖలాలతో మగ్గిపోవలసిందే

ఈ విధంగా అధోగతిలో వున్న మహిళా లోకానికి సోవియట్ ప్రభుత్వం విముక్తి ప్రసాదించింది కన్యాశుల్కాలను, బాల్య వివాహాలనూ రద్దుచేస్తూ 1921 జూన్ 14వ తేదీన శాసనం చేసింది మధ్యాసియా ప్రజల నైతిక సూత్రాలనూ, ఆచార సాంప్రదాయాలనూ పరిగణనలోకి తీసుకొని స్త్రీ స్వాతంత్ర్యానికి భంగకరమైన అమానుష సంప్రదాయాలన్నిరద్దుచేసింది.

చట్టంచేస్తేనే సరిపోదు

చట్టంచేస్తేనే సరిపోదు దానిని అమలు జరపడం చాలా కష్టం అయిపోయింది. విప్లవానంతరం గూడా, ప్రాచీన సంప్రదాయాలనే పట్టుక వ్రేలాడుతూంటా ఈ చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించారు ఈ అమానుష సంప్రదాయాలనే పట్టుక వ్రేలాడారు. ఏ మార్పునూ సహించలేని పాత తరం మంతా తరతరాల మూఢవిశ్వాసాలనూ, ఛాదస సమానత్వంకోసం తజిక్ మహిళలు సాగించిన చైతన్య యాత్ర విరామంక, నిష్కంటక పథంపై సాగలేదు. ఈ యాత్ర చాలా కంటకావృతమైంది చద్వాన్ యాష్మన్ వరదాలను దీటుకొని బయటికి వచ్చి నడవనూ, పని చేయనూ ఉద్యమించిన ఎంతోమంది తజిక్ మహిళను అంధవిశ్వాసాలవాడు కాల్చి చంపారు, లేదా హత్యలు చేశారు ఉదాహరణకు పర్వత ప్రాంతమైన గార్మ్ జిల్లాలో గ్రామ సోవియట్ తొలి మహిళా చైర్మన్ జెర్నాబ్ బీబీని అమానుషంగా హత్యచేశారు. మహిళకు చదువుచెప్పే ఉపాధ్యాయులను సైతం చిత్రహింసలు పెట్టారు, అయితే ఫ్యూడల్ బానిసత్వంనుండి విముక్తిపొంది స్వేచ్ఛా వాయువులను పీల్చిన తజిక్ మహిళలను ఈ హత్యలూ, అమానుషకాండా అడ్డుకోలేక పోయాయి

ఆ గహంతో తన బురకాను చించి వేస్తున్న ఒక స్త్రీ శిల్పం మనకు అబర్‌జైజాన్ రాజధాని బాకూ నగర మధ్యంలో కనిపిస్తుంది సోవియట్ మధ్యాసియా మహిళల సవ్యైతిన్యానికి ఈశిల్పంప్రతీక, గతకాలపు మహిళ బానిసజీవితాన్ని ఈ శిల్పం మనకు గుర్తుచేస్తూవుంది

దేశ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన విప్లవాత్మకమయిన అభివృద్ధి తజిక్ మహిళకు సామాజిక వ్యవహారాలలో యాజమాన్య ప్రతిపత్తి కల్పించింది. అర్ధశతాబ్ది క్రితం తజిక్‌స్థాన్‌లో ఒక్క ఎర్రిమి కూడా లేదు నేడు వందల సంఖ్యలో భారీ ఎర్రిమలు వెలియడమేగాక, చివరకు వ్యవసాయం సైతం యాంత్రికం చేయబడింది

ఈ పరివర్తనలన్నింటిలో మహిళలు ప్రముఖ పాత్ర వహించారు నేడు తజిక్‌స్థాన్ జాతీయార్థిక వ్యవస్థలో బదు లక్షల మంది మహిళలు పనిచేస్తున్నారు సోవియట్ యూనియన్‌లో అత్యున్నత విద్యమయిన సోషలిస్టు శ్రమవీర బిరుదాన్ని 80 మంది మహిళలు పొందారు మరో 12 వేల మంది తజిక్ మహిళలు అనేక సోవియట్ పథకాలనూ విడుదాలనూ పొందాలంటే నేటి తజిక్ మహిళ సాధించిన స్థానాన్ని గురించి వేరే చెప్పనవసరం లేదు.

నేడు తజిక్‌స్థాన్‌లో మంత్రులుగా, కర్మాగార డైరెక్టర్లుగా సమిష్టిక్షేత్రాలచైర్మన్లుగా మహిళలు పనిచేయడం సర్వసామాన్య విషయం ఈ రిపబ్లిక్ పార్లమెంటు సభ్యులలో ప్రతి ముగ్గురిలో ఒకరు మహిళ ఈరిపబ్లిక్ స్థానిక సంస్థలకు తొమ్మిదివేలమందికి పైగా మహిళలు ఎన్నికయ్యారు కార్మిక, సాంస్కృతిక, విద్యారంగాల అభివృద్ధికి మహిళలు కీలకమైన కృషిచేస్తూ వున్నారు

ఒకనాడు పారిపత్యం అంటే ఏమిటో తెలియని తజిక్ మహిళలు నేడు రిపబ్లిక్ ప్రజా రోగ్య సర్వీసును మొత్తంగా తమ చేతుల్లో పెడుతున్నారు. ఈ రిపబ్లిక్‌లో ప్రతి ఎదమంది డాక్టర్లలో 7 గురు మహిళలు ఉపాధ్యాయులు. పరిశోధకులలో మూడోవంతు మంది మహిళలు

మహిళా జాగృతిపైనే భావితరాల చైతన్యస్ఫూర్తి ఆధారపడి వుంటుందినడం నిస్సందేహం దీనికి తజిక్ మహిళ జీవితమే ప్రత్యక్ష ఉదాహరణ.

స్త్రీ కాంత్

రేడియో

గురువారం - జనవరి 20

శక 1898 పుష్య 30

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00వందేమాతరం, 6.10 భక్తిరంజని 6.55 ప్రకాశం జిల్లా సమాచారలేఖ, 7.15 చైతన్యరథం; 7.30 చిత్రసీమ - రంగుల రాట్నం, శ్రీకృష్ణ సత్య, భక్త తుకారాం, చెల్లెలి కాపురం అమ్మకోసం, రాదమ్మ పెళ్ళి, రామయ తండ్రి 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రాథమిక పాఠశాలలకు; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ - తీర్చు గులేబకావళి కథ, జరిగిన కథ, పెద్ద బాబాయి, గలిపేడలు, పాపంవసినాడు, 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి

ప్రసారము III

5.15 మీనాక్షి రామకృష్ణన్ - గానం; 5.30 సంస్కృత పరిచయం, 7.45 ఈనాటి విషయం; 8.00 కాకతాళీయం - నాటిక, రచన: ఎమ్. వి. కె. మూర్తి; 8.15 సంగీత సుధ - ఎ కె సి. నటరాజన్ - క్లారినెట్ 8.45 జానపద గేయాలు; 9.30 ప్రత్యేక నాటకం; 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, 6.10 భక్తిరంజని; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 చైతన్యరథం, 7.30 సంగీత శిక్షణ, 7.45 ఒక్కొక్క మెట్టు; 8.30 దుర్గి కృష్ణమూర్తి - నాదస్వరం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 1.00 చిత్రతరంగిణి. 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి - అత్యయిక పరిస్థితిపై పాటలు. 5.30 సంస్కృత పఠనయం - 45 బర్కత్ ఆలీఖాన్ - గానం, 6.30 యువవాణి. 8.00 కాకతాళీయం.నాటిక; 8.15 ఎద్య పరంపర, 9.30 గోపాలుడు ఒక పౌరుడు - ప్రత్యేక నాటకం, రచన - ఆదివిష్ణు, సమర్పణ: పి. ఆర్. రెడ్డి; 10.30 ప్రసార సమాప్తి.

అత్యంత ఆకర్షణీయంగా రిపబ్లిక్ దినోత్సవాలు

ఏర్పాట్లపై రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ మహేంద్రసింగ్ వివరణ

న్యూఢిల్లీ జనవరి 17

జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా సాంప్రదాయక నృత్యాలు ఏనుగులు, ఒంటెలతో కవాతు జరుగుతుంది. వీటితోపాటు మామూలుగా ప్రదర్శించే భారత అధునాతన ఆయుధ సంపత్తి కవాతు కూడా జరుగుతుంది

కవాతులో ప్రదర్శించబడే ఆయుధాలలో మొట్టమొదటి సారిగా "వైజయంతి" టాంకులు "టి 55" రష్యన్ టాంకులు 75 యం యం తుపాకులు 105 యం యం, వైమానిక దళాల తుపాకులను ప్రదర్శిస్తారు.

భారత్‌లో తయారు చేసిన భూమి నుండి గగనతలంలోకి ప్రయోగించే పైథర్-కోబ్ మిసైలీలు, టాంకులను విచ్ఛిన్నంచేసేఎస్.ఎస్.బి-1 మిసైలిను కూడా ప్రజలు ప్రదర్శనలలో తిలకించవచ్చు.

మిసైలీలోల్లు ఉపయోగించే పి 16 మిసైలీలు, నల్ మిసైల్‌పై ప్రయాణించే రాకెట్లుకూడా ప్రదర్శించబడతాయి

భారత వైమానికదళంలోని ప్రముఖమైన 'మిగ్-41' విమానాన్ని ఒక సైనిక ఉక్కుపై అమర్చి ప్రదర్శిస్తారు. దీని వెనుక భాగంలో తయారు చేసిన జెట్ ఫైటర్ "గిరజ్" వుంటుంది

స్వదేశంలో తయారుచేసిన భూమి నుండి ఆకాశంలోకి ప్రయోగించే "శామ్-2" మిసైలీ, ఆకాశం నుండి భూమి మీదకు ప్రయోగించే 88 యం. యం రాకెట్లు "కె-13" మిసైలీలు ప్రదర్శింపబడతాయి.

అనేక సంవత్సరాల తర్వాత కవాతులో ఏనుగులను తిరిగి ప్రవేశ పెడుతున్నట్లు యిందులో అరు ఏనుగులు పాల్గొంటాయని రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీహర్ మందర్‌సింగ్ చెప్పారు

ఒంటెలను కూడా 22 నుండి 42 కు పెంచడం జరిగిందని ఆయన చెప్పారు. రాజస్థాన్‌లోని ఎడారులలో గస్తీకై సరిహద్దు భద్రతా దళాలు ఒంటెలను వినియోగిస్తాయి

దేశంలోని వివిధ మతాలకుప్రాతినిధ్యం యిస్తూఉత్సవంలోసాంప్రదాయకనృత్య బృందాలను 12 కి పెంచినట్లు ఆయన చెప్పారు

కవాతులో మొత్తం 2200 మంది పాల్గొంటారు. యిందులో 1000 మంది సైనిక దళాల నుండి మిగిలిన వారు పోలీసు, సరిహద్దు భద్రతాదళం, భారత టిబెట్ సరిహద్దు పోలీస్, రైల్వే రక్షక దళం, హోంగార్డులు వంటి సంస్థల నుండి పాల్గొంటారు వీరితోపాటు 1300 మంది పాఠశాల బాలబాలికలు డ్యాన్స్, మార్చింగ్ చేస్తారు.

నాగా రెజిమెంటు

మొట్టమొదటిసారిగా రిపబ్లిక్ దినోత్సవాలలో ఒక నాగా రెజిమెంటు పాల్గొంటున్నది దీనికి జనరల్ అజన్ నాయుడు నాయకత్వం వహిస్తారు

కవాతు ప్రారంభం కావడానికి ముందు రెండు "యం. ఇ-8" హెలికాప్టర్లు రాష్ట్రపతి మార్గంపై పూలరేకులను వెదజల్లుతాయి. చివరలో 15 కవి చెరెవ్‌విమానాలు: ఏడు హంటర్ విమానాలు ఆకాశంలో విన్యాసాలు చేస్తూ జాతీయ పతాకంలో వున్న రంగులను క్రిందికి వెదజల్లుతాయి.

కవాతుకు ముందు శ్రీమతి ఇందిరా గాంధీ, ఇండియా గేటు వద్ద అమర్ జవాన్ వద్ద దేశరక్షణలో ప్రాణార్పించిన వారి గౌరవార్థం పుష్పగుచ్ఛం వుంచి శ్రద్ధాంజలి ఘటిస్తారు.

15 లక్షల మంది ప్రేక్షకులు

ఈ సంవత్సరం 15 లక్షల మందిప్రజలు రిపబ్లిక్ దినోత్సవాలనుతిలకిస్తారనిఅంచనా. 98 వేల మంది ప్రజలకు ఆకామడేషన్ ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ముఖ్యమైన ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు.

యువజన కాంగ్రెస్ విద్యార్థి విభాగానికి మల్‌హోత్రానియామకం

న్యూఢిల్లీ జనవరి 17

అఖిలభారత యూత్ కాంగ్రెస్‌లో విద్యార్థి వ్యవహారాల విభాగానికి ఇన్‌చార్జిగా నేషనల్ స్టూడెంట్సు యూనియన్ ఎదాన కార్యదర్శి శ్రీ దీపక్ మల్‌హోత్రాను యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అంబికా సోని నియమించారు

శ్రీమల్‌హోత్రా ఢిల్లీ నేషనల్‌స్టూడెంట్సు యూనియన్ మాజీ అధ్యక్షుడు, కిరోరిమల్ కాలేజి విద్యార్థి సంఘానికి అధ్యక్షులు.

విద్యార్థులు యూత్ కాంగ్రెస్ కార్యకలాపాలవల్ల సంతృప్తిగాంధి 5 అంశాల కార్యక్రమం అమలుపట్ల ఆసక్తితో వుండటం చేత యువజన కాంగ్రెస్‌లో విద్యార్థి విభాగానికి ఇన్‌ఛార్జీని నియమించాల్సిన అవసరం ఏర్పడిందని ఆమె తెల్పారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, జనవరి 18

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 17.1.77 నాటి బోర్డు ధరలు (క్వింటాల్‌కు పంచి అర్థులు, వస్తులు మినహా)

ధాన్యం

	మసూరి	అన్నపూర్ణ
విజయవాడ	పా 120.00	100.00
	క్రా 92.00	82.00

బియ్యం

విజయవాడ	పా. 215.00	190.00
	క్రా 170 00	—

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	190.00	206.00
రాజమండ్రి	175 00	210 00
గుంటూరు	190.00	200 00
	పెసలు	కనగలు
విజయవాడ	180.00	155.00
రాజమండ్రి	185.00	—
గుంటూరు	185 00	145 00

వేరుశనగ

	ఎన్పు	నూనె
విజయవాడ	—	190.00

బెల్లం

	1వ రకం	2వ రకం
జాడేవల్లిగూడెం	163.00	141.00

ధనియాలు

విజయవాడ	—	812.50

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	440 50	360 00
కడప	342.00	330.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	పా 600 00	400 00
	క్రా 850.00	650.00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	950.00	1100.00
పాలకొల్లు	850.00	1000 00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డు 10 గ్రాములు		672.00
వెండి స్పాట్ (కిలో)		120 .00



నిర్యాణము

1977 జనవరి 14వ తేదీ శుక్రవారం ఉదయం

మా నాయనమ్మగారైన దగ్గుబాటి సరస్వతమ్మగారు పరమపద సాయుజ్యము పొందినారు.

పెదకర్మ ది 24-1-77 సోమవారం కారంచేడులోని మా స్వగృహమందు జరుగును గాన తెలియజేయడమైనది.

ది 15 1 77 కారంచేడు

మనుమలు దగ్గుబాటి హనుమానాయుడు, దగ్గుబాటి రామమోహనరావు.

కనకదుర్గా టాకీస్ విజయవాడ

ఆంధ్రప్రదేశ్ సినిమా చరిత్రలో నిమూత్న ప్రయోగం

ఉత్తర భారత దేశంలో గోల్డెన్‌జూబ్లీ చేసుకోబోతున్న సూపర్ హిట్ చిత్రం:

రాజశ్రీ ప్రొడక్షన్ (ప్రై) లిమిటెడ్ వారి

చిత్‌చోర్

CHIT-CHOR

(సినిమా స్కోపు-కలర్)

21.1.77 నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు ఒక్క ఆట మాత్రమే

మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఆటలతో విడుదలచేసే భాగ్యం మాకు లభించనందినిన రాజశ్రీ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్ వారికి, విజయవాడలో మా థియేటర్‌లో మధ్యాహ్నం ఆటలు ఆదరిస్తున్న ప్రేక్షక మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

పైరు మొలకెత్తునప్పటి నుంచీ—

సుమిథియాన్, ఫ్యురడాన్, డాయ్‌ఫోలటాన్‌లతో-మరి పైరును రక్షించండి పంట తెగుళ్ళను నిర్మూలించి మీకు అధిక లాభాలను పెంపొందించేందుకు తోడ్పడుతుంది.

®SUMITHION is the registered trade mark of Sumitomo Chemical Company Limited Osaka Japan

fmc furadan® IS A REGISTERED TRADEMARK OF FMC CORPORATION

PATENT NUMBER 97322 OF FMC CORPORATION

®DIFOLATAN is the Registered Trade Mark of Chevron Chemical Company San Francisco California U S A for a sulphenimide fungicide

సుమిథియాన్ 50 ఇసి
సోకిన వెంటనే కీటకాలను, విర్మూలించే స్పార్శిక కీటకనాశని. అయినప్పటికి మనుష్యులకు, కోళ్ళకు మరియు చేపలకు సురక్షితమైనది

ఫ్యురడాన్ 3జి
కీటకాలనుంచీ, తెగుళ్ళ నుంచీ వరి పంటను సురక్షితంగా ఉంచేందుకు ప్రత్యేకంగా ఫార్ములేట్ చేయబడిన కీటకనాశని, విస్తృత పరిధి చర్యగలిగి ఎక్కువ కాలం నిలచియుండేది తొలిచే పురుగులను అకులు నములు పురుగులను గూడా నాశనం చేస్తుంది. గింజలకి పూతగా గూడా వాడవచ్చును

డాయ్‌ఫోలటాన్ 80 డబ్ల్యు
విస్తృత పరిధి చర్యగల, ఆర్గానిక్ (నాన్-మెటాలిక్) బూజునాశని, అద్భుతమైన 'అంటిపెట్టుకునే' చర్యగలది 100కి పైగా బూజు తెగుళ్ళను నిర్మూలిస్తుంది గింజలకి పూతగా గూడా వాడవచ్చు

వ్యాపార వివరాలకోసం ఈ చిరునామాకు వ్రాయండి

రాల్లీస్ ఇండియా లి.
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
320, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001

OBM/7521/TL

ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ వారి రజతోత్సవ చిత్రం

జనవరి 26 ఉదయం ఆటతో విడుదల!

అత్తవారిల్లు

ఎ.వి.సుబ్బారావు
కె.ప్రత్యగాత్మ
టి.చలపతిరావు

నవయుగ

NVKR

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: పి. రామనాథరావు, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004, R. No. 113/57